www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 115 మంగళవారం, సెప్టెంబర్ 08, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

9866330400



## రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తాం

**'గ్లోబల్ సమ్మిట్'పై సమీక్షలో సీఎస్ సంజయ్ జాజు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 7 :** 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో నిర్వహించనున్న ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి విస్తృతంగా పరిచయం చేయడంతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్టించేందుకు కృషి చేయాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సన్నాహకాలను సమీక్షించారు. రానున్న ఇన్వెస్ట్ తెలంగాణ – తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026 నిర్వహణకు

మిగతా2లో...

## కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా
- కొడంగల్‌లో 81 వేల ఓట్లు గల్లంతు
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర
- దీనిపై లౌకిక శక్తులు ఏకం కావాలి
- సర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ సెప్టెంబర్ 7 :** తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు. తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది

మిగతా2లో...

## పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఒకే నిబంధన

**- గ్యాస్ వినియోగదారులకు కేంద్రం తీపికబురు**



**న్యూఢిల్లీ, 7 :** వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ 25 రోజులకే ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ బుక్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు అక్కడ 45 రోజుల వ్యవధి ఉండేది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల న్నింటికీ ఇక 25 రోజుల నిబంధనే అమల్లో ఉంటుంది. ఈ మార్పును

మిగతా2లో...

## తెలంగాణలో 'సర్' గడువు మరోసారి పొడిగింపు




**హైదరాబాద్ సెప్టెంబర్ 7 :** మరోసారి సమగ్ర ఓటర్ జాబితా(సర్) ప్రక్రియ గడువును ఎన్నికల సంఘం పెంచింది. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు ఉన్న గడువును పొడిగించింది. ముందుగా ఈ నెల 16 వరకు ఉన్న గడువును అక్టోబర్ 7 వరకు

మిగతా2లో...

## మహిళా ఎమ్మెల్యేలపై దాడికి రేవంత్‌రెడ్డిదే బాధ్యత

- పోలీసులపై చర్యలు తీసుకోవాలి :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సీఎం క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం
- ఇదేనా ఇందిరమ్మ ప్రజాపాలన ?
- బీఏసీ సమావేశం బహిష్కరణ



**హైదరాబాద్ సెప్టెంబర్ 7 :** మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సీఎం రేవంత్‌రెడ్డిదే పూర్తి బాధ్యత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) అన్నారు. సీఎం క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్ట బోమని చెప్పారు. ఆడబిడ్డల చీరలు లాగి గొంతులు పట్టి జుట్టు లాగడమే ఇందిరమ్మ ప్రజాపాలన అని ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామనే భయంతోనే ప్రభుత్వం తమను అడ్డుకుందని చెప్పారు. రాహుల్‌గాంధీకి ఒక నిబంధన, తమకు మరో నిబంధన వర్తిస్తుందా?అని

మిగతా2లో...

## ఆరావళి కొండల నిర్వచనం.. హైపవర్ కమిటీ గడువు పొడిగింపు



**హైదరాబాద్ సెప్టెంబర్ 7 :** ఆరావళి కొండల నిర్వచనం, సరిహద్దుల నిర్ధారణపై సుప్రీంకోర్టు హైపవర్ కమిటీ(హెచ్‌పీసీ)ని నియమి ంచిన విషయం తెలిసిందే. సదురు ఉన్నత స్థాయి కమిటీ నివేదిక సమర్పణపై గడువు పొడిగించాలని ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది. ఈ మేరకు సోమవారం ఈ ఏడాది నవంబర్ 30 వరకు ధర్మాసనం

మిగతా2లో...



## ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- నిషేధిత భూములు 22ఏ జాబితాపై సభలో రగడ
- ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభలో బీజేపీ నినాదాలు
- 22ఏ అంశంపై చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాం
- సభ సజావుగా సాగేందుకు సహకరించాలి
- 22ఏ జాబితాపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ
- వచ్చే బోనాల నాటికి ఇందిరమ్మ ఇళ్లు పూర్తి
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ సెప్టెంబర్ 7 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే నిషేధిత భూములు 22ఏ జాబితా వ్యవహారంపై సభలో రగడ మొదలైంది. 22ఏ నిషేధిత భూముల నిబంధన కింద ప్రైవేట్ భూముల నమోదుపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభలో నినాదాలు చేశారు. ఈ వివాదంపై తక్షణమే విచారణ కమిటీని వేయాలని బీజేపీ సభ్యులు ప్రభుత్వాన్ని పట్టుబట్టారు. ఈ ఆందోళనపై శాసనసభా వ్యవహారాల శాఖ

మిగతా2లో...

## తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలి

**- సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ సెప్టెంబర్ 7 :** శాసనసభ స్పీకర్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. దళిత వ్యక్తిని ప్రతిపక్ష నేతగా

మిగతా2లో...

## అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

**- రాష్ట్ర హోం శాఖకు తెలంగాణ హైకోర్టు నోటీసులు**



2లో

## అసెంబ్లీలో స్పీకర్ కంటతడి



**హైదరాబాద్ సెప్టెంబర్ 7:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు, మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్‌ను కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సంఘీ భావం తెలిపారు. ఈక్రమంలోనే స్పీకర్ భావోద్వేనికి గురైయ్యారు. స్పీకర్ గౌరవాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. బీజేపీకి కూడా బాధ్యత ఉందని చెప్పారు. బీజేపీ నేతలు సభకు సహకరించాలని కోరారు. స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అవమానిం చడంపై బీజేపీ వైఖరి చెప్పాల ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నారని ధ్వజ మెత్తారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయ డం దుర్మా ర్గమని అన్నారు. అధికా రంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ రూల్స్ పాటించలేదని.. ఇప్పుడు ప్రతిపక్షంలోనూ రూల్స్ పాటించట్లేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహించారు. అయితే, స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోను సీఎంవో విడుదల చేసింది.

# మహిళా ఎమ్మెల్యేలపై దాడికి రేవంత్‌రెడ్డిదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. దళిత, మహిళా వ్యతిరేకి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. దళితులపై చిత్తశుద్ధి ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్లపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా?అని సవాల్ విసిరారు. ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా బీఏసీ సమావేశాన్ని బహిష్కరించామని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించామనీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా, మానవ హక్కుల కమిషన్లకు వెళ్తామని అన్నారు. సీఎం కూడా ఎమ్మెల్యేనే అనీ, స్పీకర్ పక్షపాత వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు.నెలరోజులపాటు అసెంబ్లీ సమావేశాలను నడపాలని కోరారు.

యాదవరెడ్డి, జగదీశ్‌రెడ్డి, శంభీపూర్ రాజు, సంజయ్, హరీశ్‌రావుతోపాటు తనను కూడా పోలీసులు గాయపరుస్తూ ఈడ్చుకుంటూ తీసుకెళ్లారని అన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

**జగదీశ్‌రెడ్డికి కేటీఆర్ పరామర్శ** అసెంబ్లీ వద్ద సోమవారం ఉదయం జరిగిన తోపులాటలో అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రితో చికిత్స పొందుతున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, మాజీమంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు.

కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు. తెలంగాణలో సర్? ప్రక్రియ మొదలవ్వకముందు ప్రధాన ప్రతిపక్షం మాట్లాడింది. కోటి ఓట్లు తొలగించిన తర్వాత సర్?కు వ్యతిరేకంగా వారు ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు. బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం ఆ అంశాన్ని లేవనెత్తడం లేదు. 2029లో జరగబోవు ఎన్నికల్లో నరేంద్రమోదీ ఓటమికి ఈ ఓట్లతోనే పునాది పడుతుంది.

ఈ ఓట్లు తొలగిస్తే మోదీకి వెయ్యేనుగుల బలం చేకూరుతుంది. ఎన్నికలు ఎప్పుడో ఉన్నాయి అప్పుడు చూద్దామనుకోవద్దు. గెలుపోటములను నిర్ణయించేంది ఎస్?ఐఆర్ అని అన్నారు. వ్యవసాయం గురించి సాధికారంగా మాట్లాడగలిగిన వ్యక్తి సారంపల్లి మల్లారెడ్డి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూమిలోని సారం నుంచి మొదలుపెట్టి నీరు, విత్తనం, పెట్టుబడి, పంట, గిట్టుబాటు ధర.. అన్ని అంశాలు కూలంకషంగా చెప్పేవారని గుర్తుచేశారు. వ్యవసాయం గురించి అవగాహన కోసం సారంపల్లి మల్లారెడ్డి రాసిన పుస్తకాలు చదివానని తెలిపారు. సారంపల్లి మల్లారెడ్డిని తక్కువసార్లే కలిసినప్పటికీ, ఆయన అంటే అపారమైన గౌరవం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూని స్టుల పోరాటాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడ్డాయని చెప్పారు.దున్నేవాడికే భూమి అంటూ ఎన్నో రైతు సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కమ్యూని స్టులు అంటే తనకు పరోక్షంగా చాలా అభిమానమని వివరించారు. అసైన్డ్?, పోడు పట్టాలు దక్కాయంటే పోరాటం కమ్యూనిస్టులది, పరిష్కారం కాంగ్రెస్?దని వివరించారు. వారి ఉద్యమాల ఫలితంగానే కాంగ్రెస్ అనేక చట్టాలు తెచ్చిందని గుర్తుచేశారు.

# ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించారు. 22ఏ అంశంపై సభలో స్వల్పకాలిక చర్చ చేపట్టేందుకు తమ ప్రభుత్వం సంపూర్ణ సిద్ధంగా ఉందన్నారు.

బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ అంశానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని, నిబంధనలకు అనుగుణంగా చర్చపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం సభను అడ్డుకోవడం సరికాదని, సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని బీజేపీ ఎమ్మెల్యేలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అయితే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు సర్దిచెప్పినప్పటికీ బీజేపీ ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గకుండా పోడియం వద్ద కాసేపు నినాదాలు చేశారు. విచారణకు నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటన చేసేవరకు వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేయడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దాంతో తెలంగాణ అసెంబ్లీ 15 నిమిషాల పాటు వాయిదా వేశారు.

ఆ తరువాత సభ ప్రారంభం కాగా, బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని బయట వాళ్లు, లోపల వీళ్లు ఆందోళనకు దిగుతున్నారంటూ కాంగ్రెస్ సభ్యులు వ్యాఖ్యానించారు. సభలో ప్రజా సమస్యల పరిష్కారానికి, అర్థవంతమైన చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై సభా సమయాన్ని వృధా చేస్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎస్సీల అభివృద్ధితో పాటు ఫీజు రీయింబర్స్మెంట్, క్రీడల అభివృద్ధి వంటి కీలక అంశాలపై ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నా... వాటిని వదిలేసి బురదజల్లే రాజకీయం చేయడం ప్రతిపక్షాలకు తగదని సూచించారు.

రాష్ట్రంలో కీలకమైన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లక్ష కోట్ల కుంభకోణంపై విచారణ కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఏడాది క్రితమే కేంద్రానికి లేఖ రాసినా... ఆ ఎంక్వయిరీని ఎందుకు తొక్కిపెడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యేల్ని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం విషయంలో విచారణను ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఆపుతున్నారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు.

దీనిపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ 22ఏపై స్వల్ప కాలిక చర్చ పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని, 22 ఏ అంశంపై చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీజేపీ సభ్యులు కూర్చోవాలన్న స్పీకర్?, సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆ పార్టీ సభ్యులను కోరారు.

బీఏసీలో నిర్ణయం తీసుకుని 22ఏపై చర్చిద్దామని తెలిపారు.బీఏసీ సమావేశంలో 22 ఏ అంశాన్ని మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 22 ఏపై స్వల్ప కాలిక చర్చకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమని హామీ ఇచ్చారు.

నియమ నిబంధనలకు అనుగణంగా బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని బీజేపీ ఎమ్మెల్యేలకు చెప్పారు. ప్రతిపక్షాలు చర్చకు సహకరించాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ సర్దిచెప్పినా బీజేపీ ఎమ్మెల్యేలు వినకుండా 22ఏపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. రాజకీయాల కోసం సభను అడ్డుకోవడం సరైంది కాదని శ్రీధర్ బాబు విమర్శించారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని బీజేపీ ఎమ్మెల్యేలను కోరారు. అయితే శ్రీధర్ బాబు విజ్ఞప్తిని బీజేపీ సభ్యులు పట్టించుకోలేదు.

పదేపదే ఆయన కోరినా 22ఏ పై తక్షణమే చర్చ జరిగాలని పట్టుపట్టారు. దీంతో సభలో గందరగోళం చెలరేగింది. ఓ దశలో స్పీకర్ సభను వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తరువాత కూడా బీజేపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. వచ్చే బోనాల పండుగ నాటికి ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేస్తామని శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు నియోజకవర్గాన్ని యూనిట్?గా తీసుకున్నట్లుగా వివరించారు. లబ్ధిదారులకు మార్కెట్ ధర కంటే తక్కువ రేటుకే సిమెంట్ ఇప్పిస్తామని చెప్పారు.పేదలు నివసించే ప్రాంతంలోనే ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇస్తామని పొంగులేటి వెల్లడించారు. 2023 ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం హడావిడిగా కొంతమందికి పట్టాలిచ్చిందన్నారు. వారు ఇచ్చిన ఇళ్లలో చాలా మంది నివసించట్లేదని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పేదలు నివసించే ప్రాంతానికి 30-40 కిలోమీటర్ల దూరంలో ఇళ్లు ఇచ్చారని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించే వారిని అంటరాని వారిగా చూసేవారని ఆయన తెలిపారు.

# యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

**ప్రయాణికులతో వెళుతున్న వాహనం బోల్తా**

**12 మంది మృతి, పదుల సంఖ్యలో గాయాలు**

**బాఘ్‌పత్,సెప్టెంబర్ 7 :** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బాఘ్‌పత్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ప్రయాణి కుల తో వెళుతున్న ఓ పికప్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 12 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. రాజస్థాన్ నుంచి 32 మంది ప్రయాణికులతో బదౌన్‌కు బయలుదేరిన పికప్ వాహనం,. సోమవారం అర్ధరాత్రి దాదాపు 12:30 గంటల సమయంలో ఖేక్డా పోలీస్ స్టేషన్ పరిధిలోకి రాగానే ప్రమాదానికి



గురైంది. వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో బోల్తా పడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖేక్డా, బాఘ్‌పత్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారని, ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మేల్కొనేలోపే వాహనం బోల్తా పడిందని క్షతగాత్రులు తెలిపారు. అయితే, వెనుక నుంచి మరో వాహనం ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని డ్రైవర్ పేర్కొంటున్నాడు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగి స్తున్నారు. మృతుల వివరాలను సేకరిస్తున్నామని, బాధితుల కుటుంబ సభ్యుల సమాచారం కోసం 9454417383 నంబర్‌లో సంప్రదించాలని బాఘ్‌పత్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఒకే నిబంధన

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ రంగ చమురు సంస్థలను కేంద్రం ఆదేశించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) ఈ నిబంధనను అమలు చేయనున్నాయి. రీఫిల్ బుకింగ్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న తేడా ఇక ఉండదు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఎల్‌పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. రీఫిల్ బకాయిలు కూడా గణనీయంగా తగ్గాయని చెప్పారు. దీంతో 45 రోజుల నిబంధనను సడలించినట్లు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎల్‌పీజీ సరఫరాపై ఒత్తిడి పెరిగింది. దీంతో డిమాండ్‌ను నియంత్రించేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధిని కేంద్రం తీసుకొచ్చింది. ఇప్పుడు పరిస్థితి మెరుగుపడటంతో ఆ పరిమితిని తొలగించింది.

# అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

**హైదరాబాద్ సెప్టెంబర్ 7 :** తెలంగాణ అసెంబ్లీ వద్ద సోమవారం ఉదయం జరిగిన ఉద్రిక్తతల పై రాష్ట్ర హోం శాఖకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని పోలీసులను ఆదేశించింది. ఎమ్మెల్యేలపై పోలీసులు చర్యలు తీసుకో వద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారని స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యే లపై దాడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులను గుర్తించాలని, ఈ ఘటనపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ అంశంలో డిజిపి నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చూడలేకపోతున్నారని సీఎం అన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక ఆలోచనను సరిదిద్దకపోతే భవిష్యత్ తరాలు ఈ సభను క్షమించవన్నారు. ఈ రకమైన అవమానం ఎప్పుడూ, ఎక్కడా జరగలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశానికి సంబంధించి కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. స్పీకర్ చైర్‌ను అభ్యంతరకర భాష మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలన్నారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని.. లేకపోతే బర్తరఫ్ చేయాలన్నారు. తాము ఏం మాట్లాడినా వెనుక కేసీఆర్ ఉన్నారని బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మరోసారి సర్ గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

పొడిగించినట్లు తెలిపింది. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ అనంతరం వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియ కొనసాగనుంది. ఈ ప్రక్రియను నవంబర్ 5లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం పూర్తైన తర్వాత నవంబర్ 9న తెలంగాణలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు.

# ఆరావళి కొండల నిర్వచనం.. హైపవర్ కమిటీ గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

గడువు ఇచ్చింది. ఫిబ్రవరి 2027 వరకు గడువు పొడిగించాలన్న కమిటీ అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. అవసరమైతే కమిటీ "పగలు రాత్రి" పనిచేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఇకపై ఎలాంటి పొడిగింపు ఇవ్వబోమని స్పష్టం చేసింది. రాజస్థాన్, గుజరాత్‌లోని గిరిజన వర్గాలతో సహా సంబంధిత వర్గాలన్నింటి వాదనలు వినాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి హెచ్‌పీసీ మరో ఆరు నెలల సమయం కోరింది. ఈ విషయంపై తదుపరి విచారణ డిసెంబర్ 2న జరగనుంది.

# రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి చర్చించారు. గ్లోబల్ సమ్మిట్‌కు దేశ, విదేశాల నుంచి ప్రముఖులు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు, సీఈఓలు, సీఏక్స్ఓలు, దౌత్యవేత్తలు తదితరులను పెద్ద సంఖ్యలో ఆహ్వానించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమ్మిట్‌కు హాజరుకావాల్సిందిగా ప్రముఖులకు ఈ-మెయిల్స్ ద్వారా అధికారిక ఆహ్వానాలు పంపే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సూచించారు.సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆహ్వానితుల జాబితాను సిద్ధం చేసి, ఆహ్వానాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణలోని ఫ్యూచర్ సిటీ, ఐటీ, ఏఐ, ఫార్మాస్యూటికల్స్, డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగాలు, మౌలిక వసతులు, ఆవిష్కరణలు తదితర రంగాల్లో ఉన్న అవకాశాలను సమ్మిట్ ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులకు సమర్థవంతంగా ప్రదర్శించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో సమయపాలనతో కూడిన కార్యాచరణను అమలు చేయాలని సీఎస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు కృష్ణ ఆదిత్య, అజిత్ రెడ్డి, అనుదీప్ దురిశెట్టి, నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నట్టు సమాచార పౌర సంబంధాల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదు: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు



**హైదరాబాద్:సెప్టెంబర్ 7** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలను ఉద్దేశించి తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, స్పీకర్ స్థానమంటే తనకు అపారమైన గౌరవం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పష్టం చేశారు.పోలీసుల అక్రమాలను ప్రశ్నిస్తే.. దాన్ని స్పీకర్‌ను అవమానించినట్లు చిత్రీకరిస్తూ కాంగ్రెస్ నేతలు శవరాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల డిమాండ్లకు భయపడేది లేదు" అని తేల్చిచెప్పారు. అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల, ప్రజాప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, తన ప్యాంటు లాగి గొంతు నొక్కేందుకు యత్నించిన పోలీసు అధికారులపై మాత్రమే తాను ఆగ్రహం వ్యక్తం చేశానని, తీవ్ర అసహనంతో అన్న మాటలను స్పీకర్‌కు ఆపాదిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొత్త తండా కాంగ్రెస్ నాయకులు కొర్ర వాల్‌సింగ్-పద్మ దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనవిజయం




**దేవరకొండ సెప్టెంబర్ 07**
హైదరాబాద్, తుర్కయంజాల్‌లోని కెపిఆర్ఎస్ అచల రేట్రేయాయ్‌లో నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర వాల్‌సింగ్ – పద్మ దంపతుల కుమార్తె నిశ్చితార్థ మహోత్సవం అత్యంత వైభవంగా మరియు కన్నులపండువగా జరిగింది. ఈ శుభకార్యానికి ఆర్టీఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన వధూవరులను అక్షితలు వేసి ఘనంగా ఆశీర్వదించారు. వారి వెంట కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో కొత్త తండా గ్రామ సర్పంచ్ పాత్లావత్ నందు నాయక్, వార్డు మెంబర్లు దేష్య నాయక్, కొర్ర దస్రు నాయక్, మరియు ఇతర ముఖ్య నాయకులు వడ్త్యా తిరుపతి, అంజయ్య, లక్ష్మణ్, ఠాకూర్, శంకర్, మోతిలాల్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేశారు. అతిథుల రాకతో వేదిక ప్రాంగణంలో సందడి నెలకొంది.

# దేవరకొండ రెవెన్యూ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా కరోలిన్ చింగ్ తియాన్ మావి బాధ్యతలు



**దేవరకొండ 07 సెప్టెంబర్ (:** దేవరకొండ రెవెన్యూ డివిజన్కు నూతన సబ్ కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కరోలిన్ చింగ్ తియాన్ మావి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన పి. పద్మప్రియ బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో కరోలిన్ చింగ్ తియాన్ మావి బాధ్యతలు చేపట్టారు.?బాధ్యతలు స్వీకరించిన అనంతరం డివిజన్ పరిధిలోని రెవెన్యూ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలకు అందాల్సిన రెవెన్యూ సేవలను మరింత వేగంగా, సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.?దేవరకొండ డివిజన్‌కు ఐఏఎస్ స్థాయి అధికారి సబ్ కలెక్టర్‌గా నియామకం కావడం పట్ల స్థానిక అధికారులు, ప్రజలు ప ార్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కరోలిన్ చింగ్ తియాన్ మావి కి రెవెన్యూ సిబ్బంది, పలు శాఖల అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి.**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 7 (**
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను బిఆర్ఎస్ నాయకులు అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం యాదగిరిగుట్టలో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాస్తారోకో చేపట్టి కొద్దిసేపు వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రాస్తారోకో కొనసాగించడంతో పోలీసులు వారిని అక్కడి నుంచి పక్కకు తీసుకెళ్లారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు యాదగిరిగుట్ట



పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి స్పీకర్ ప్రసాద్‌కుమార్‌పై అనుచితంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ భాస్కర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూస్పీకర్ ప్రసాద్‌కుమార్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని, అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చీర శ్రీశైలం గుండ్లపల్లి భరత్‌గౌడ్, కైరం కొండ వినోద్‌కుమార్, హేమేందర్‌గౌడ్, బిక్షపతి, గుండు నరసింహ పన్నీరు భరత్ మోత్కుపల్లి నవీన్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజా పాలన.. తెలంగాణ ప్రగతికి కొత్త దిశ!

**-- సంక్షేమం నుంచి ప్రపంచస్థాయి అభివృద్ధి వైపు రాష్ట్రం**
**-- డీసీసీ కార్యదర్శి కె. వినయ్ ముదిరాజ్**



**బాలానగర్ సెప్టెంబర్ 08 ( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో తెలంగాణను సంక్షేమం, సామాజిక న్యాయం, వ్యవసాయం, విద్య, వైద్యం, ఉద్యోగాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు, సాంకేతిక అభివృద్ధి రంగాల్లో ముందుకు తీసుకెళ్తోందని మేడ్చల్ జిల్లా డీసీసీ కార్యదర్శి కె. వినయ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది పడుతోందని ఆయన తెలిపారు.

**-- రైతు సంక్షేమానికి పెద్దపీట......**
రైతు కుటుంబాలకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా భారీగా పెట్టుబడి సాయం, సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని వినయ్ ముదిరాజ్ తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమానికి సుమారు రూ.1.68 లక్షల కోట్లను కేటాయించడంతో పాటు 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు.

మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం

-- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది ప్రయాణాలు జరిగాయని, మహిళా కుటుంబాలకు ఉచిత విద్యుత్, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు భారీగా బ్యాంకు రుణాలు అందించి వారిని ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

**-- పేదలకు ఆహార భద్రత.. సామాజిక భరోసా...........**
కొత్తగా 15 లక్షలకు పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం, కోట్లాది మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత కల్పించడం, రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందించడం వంటి చర్యలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి సామాజిక భద్రతను మరింత బలోపేతం చేశామని తెలిపారు.

**-- ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల.........**
ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని, అర్హులైన కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష బహుళ అంతస్తుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించడం ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

**-- సామాజిక న్యాయానికి చారిత్రాత్మక నిర్ణయాలు.........**
రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల, సామాజిక-ఆర్థిక సర్వే నిర్వహించడం, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం నిర్ణయం తీసుకోవడం వంటి చర్యలు సామాజిక న్యాయానికి కొత్త దిశ చూపుతున్నాయని వినయ్ ముదిరాజ్ పేర్కొన్నారు. కార్మికుల కనీస వేతనాల సవరణతో లక్షలాది మంది కార్మికులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.

**-- విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు.........**
ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో యువ భారత్ సమగ్ర గురుకుల పాఠశాలల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక పూర్వ విద్య, విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. భారీ ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి విద్యార్థులకు మెరుగైన విద్య అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**-- యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన.......**
వెయ్యి రోజుల పాలనలో 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామని, గ్రూప్-1 నుంచి ఉపాధ్యాయ నియామకాల వరకు కీలక నియామక ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. పోలీస్ శాఖలోనూ కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించేందుకు పారిశ్రామిక శిక్షణ సంస్థలు, పాలిటెక్నిక్ కళాశాలలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

**--నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు......**
ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం, కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, వైద్య కళాశాలల నిర్మాణం, ఉస్మానియా ఆసుపత్రి ఆధునీకరణ వంటి చర్యలు రాష్ట్ర వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాది మందికి ఆర్థిక సహాయం అందించామని చెప్పారు.

ఆహార కల్తీపై కఠిన చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు, విద్యాసంస్థల్లో భద్రతా కమిటీల ఏర్పాటు, మహిళలు--పిల్లల భద్రతకు ప్రత్యేక పోలీసింగ్, రహదారి భద్రత కోసం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

ప్రజా ఫిర్యాదులను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని విస్తరించామని, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఆన్‌లైన్ ప్రజావాణి వేదిక, ఫిర్యాదుల పరిష్కారాన్ని పర్యవేక్షించే ప్రత్యేక వ్యవస్థ అందుబాటులోకి రానుందని చెప్పారు.

భూ భారతి, భూ ధార్, కృత్రిమ మేధ ఆధారిత భూ మిత్ర వంటి సేవలతో భూ పరిపాలనలో పారదర్శకత తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలక్ట్రానిక్ కార్యాలయ విధానాన్ని విస్తరించడం, వాట్సాప్ ద్వారా వందలాది ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా డిజిటల్ పాలనకు తెలంగాణ కొత్త మార్గం చూపుతోందన్నారు

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి.

**శాంతిభద్రతలు, ప్రజల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**






**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 ( పీపుల్స్ న్యూస్)**
వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను నమోదు చేసి అనుమతి పొందాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేని వారు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమతులు పొందిన తర్వాతే మండపాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద జూదం, అభ్యంతరకర ప్రసంగాలు, అవాంఛనీయ కార్యకలాపాలకు తావివ్వకుండా భక్తి కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని తెలిపారు. మసీదులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాల సమీపంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రార్థనా సమయాల్లో మసీదుల సమీపంలోని మండపాల నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని కలెక్టర్ సూచించారు. డీజేలకు అనుమతి లేదని, మండపాల వద్ద భక్తిగీతాలను మాత్రమే వినిపించాలని స్పష్టం చేశారు.
ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ తీగలు, స్విచ్ బోర్డులు, దీపాలను సురక్షితంగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనెక్షన్ల కోసం ముందుగానే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రమాదాలకు తావులేకుండా నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించాలని తెలిపారు. పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీరు తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మండల స్థాయిలో తహసీల్దార్లు పంచాయతీ కార్యదర్శులు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి అవసరమైన ఏర్పాట్లపై కార్యాచరణ రూపొందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు అందించి పకడ్బందీగా విచారణ చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.
- ప్రతి ఓటరుకు నోటీసు అందేలా చర్యలు తీసుకోవాలి.
- విచారణ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం నిర్వహించాలి.
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.






**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (పీపుల్స్ న్యూస్)**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, వారితో పకడ్బందీగా విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.
సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ, విచారణ ప్రక్రియపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు పంపిణీ చేయాలని సూచించారు. నోటీసులు అందించిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణకు పూర్తి అవకాశం కల్పించి, వారి వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి పై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో అసమానతలు ఉన్న, మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించి 41,900 నోటీసులు సిద్ధం చేయగా, ఇప్పటివరకు 24,394 నోటీసులను జారీ చేసి సంబంధిత వివరాలను యాప్‌లో నవీకరించినట్లు తెలిపారు. నోటీసులపై విచారణ ప్రక్రియను పూర్తి చేసి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఓ కృష్ణవేణి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎండీ సలీం, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ ఎం. నితీష్,సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.

**- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పదు పతనం. రచ్చ శ్రీనివాస్**



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 7, :** తెలంగాణలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా లక్షలాది మంది పేద విద్యార్థుల చదువులు, భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. పెండింగ్‌లో ఉన్న రూ.12 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు అందక కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయడంతో 10--12 లక్షల మంది పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తక్షణమే సర్టిఫికెట్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కళాశాల యాజమాన్యాలకు పెండింగ్ నిధులు చెల్లించి సంక్షోభంలో ఉన్న విద్యా వ్యవస్థను కాపాడాలని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు. విద్యార్థుల హక్కుల కోసం రాష్ట్ర బీజేపీ చేపట్టిన "అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిరంకుశంగా వ్యవహరిస్తోందని రచ్చ శ్రీనివాస్ ఆరోపించారు. రాత్రికి రాత్రే బీజేపీ నేతలను ఇళ్ల వద్ద నిర్బంధించడం, ఉదయం నుంచే రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్యలకు నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను పోలీసు బలగాలతో అణచివేయడం సాధ్యం కాదని, నిర్బంధాలతో బీజేపీ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా అక్రమ అరెస్టులను నిలిపివేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని రచ్చ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# వీధిదీపాలతో అంజయ్యనగర్ ప్రాంతాలకు వెలుగులు

**-- ముద్దం నర్సింహ యాదవ్ చొరవతో సమస్యకు పరిష్కారం.. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**



**బాలానగర్ సెప్టెంబర్ 08 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ హస్మత్‌పేట్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ ప్రాంతంలో చాలాకాలంగా వీధిదీపాలు లేక రాత్రివేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికుల సమస్యకు పరిష్కారం లభించింది. ముద్దం నర్సింహ యాదవ్ చొరవతో పలు ప్రాంతాల్లో నూతనంగా వీధిదీపాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు అంజయ్యనగర్‌లోని సుబ్బారెడ్డి భవనం వెనుక వైపు లైన్, మజీద్ గల్లి, మూసవి చౌరస్తా, అబ్రార్‌నగర్, అబ్రార్‌నగర్ మజీద్ ప్రాంతాల్లో వీధిదీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకటి నెలకొని స్థానికులు, మహిళలు, వృద్ధులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ముద్దం నర్సింహ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యను గుర్తించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల సహకారంతో ఆయా ప్రాంతాల్లో కొత్తగా వీధిదీపాలను ఏర్పాటు చేయడంతో రాత్రివేళల్లో చీకటి సమస్య తొలగింది. వీధిదీపాలు అందుబాటులోకి రావడంతో రాత్రి సమయంలో రాకపోకలు మరింత సులభంగా, సురక్షితంగా మారాయని స్థానికులు పేర్కొన్నారు. తమ సమస్యను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముద్దం నర్సింహ యాదవ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. వీధిదీపాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో వెలుగులు నిండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గుర్తు తెలియని మృతుని కోసం ప్రజల సహకారం కోరుతూ

**- హిట్ అండ్ రన్ కేసు**







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (పీపుల్స్ న్యూస్)** ములుగు పోలీసులు 06.09.2026న జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో మరణించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం ప్రజల సహాయం కోరుతున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో జంగాలపల్లి గ్రామం, రోడ్డు "-జంక్షన్ సమీపంలో ఒక కారు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ రోడ్డు దాటుతున్న ఒక గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆ గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, వెంటనే చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి, ములుగుకు తరలించారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ, దురదృష్టవశాత్తు అదే రోజు రాత్రి 10:30 గంటలకు ఆయన మృతి చెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు సుమారు 65 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి. ఆయన గత 10 సంవత్సరాలుగా జంగాలపల్లి గ్రామంలోనే ఉంటూ బిక్షాటన చేసుకుంటూ జీవించేవాడని స్థానికులు తెలిపారు. ఆయన పూర్తి పేరు, తల్లిదండ్రుల పేర్లు, స్వగ్రామం, బంధువులు లేదా ఇతర వివరాలు ప్రస్తుతం ఏమాత్రం తెలియరాలేదు. మృతుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి, ములుగు మార్చురీలో భద్రపరిచారు. ఈ మృతుని గుర్తించడంలో ప్రజల సహకారం అత్యంత అవసరం. మృతుడి గురించి ఏమైనా సమాచారం ఉన్నవారు, లేదా ఆయనను ఎరిగిన వారు, వెంటనే ములుగు పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని కోరుతున్నాము. మీరు అందించే సమాచారం మృతుని కుటుంబాన్ని గుర్తించడానికి మరియు కేసు దర్యాప్తులో ఎంతో ఉపయోగపడుతుంది. మరిన్ని వివరాలకు ములుగు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ను సెల్ నంబర్ 8712670081 ద్వారా సంప్రదించవచ్చు. ఈ కేసు నంబర్ జతీ.చీశీ.313/2026, సెక్షన్ 106(1) దీచీా కింద నమోదు చేయబడింది.

# హైదరాబాద్ తుర్కయంజాల్ లోని కెపిఅర్'ఎస్ (KPR) అచల రేట్రేయాయ్




**దేవరకొండ సెప్టెంబర్ 07**
నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి )మండలం కొత్త తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర వాల్ సింగ్ - పద్మ దంపతుల కుమార్తె నిశ్చితార్థ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి అర్టీఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాత్లావత్ నందు నాయక్, వార్డు మెంబర్లు దేష్య నాయక్, కొర్ర దస్రు నాయక్, ఇతర నాయకులు వడ్త్యా తిరుపతి, అంజయ్య, లక్ష్మణ్, ఠాకూర్, శంకర్, మోతిలాల్ తో పాటు పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు మరియు బంధుమిత్రులు పాల్గొని వేడుకను జయప్రదం చేశారు.

# నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వాక్యాలపై ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (పీపుల్స్ న్యూస్)**
08-09-2026 నాడు ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాత మధు చిల్లరగా సమాజం సిగ్గుపడేలా చేసిన అనుచిత వాక్యాలపై ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముశినేపల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కేంద్రంలో ధర్నా చేసి బిఆర్ఎస్ పార్టీ దిష్టబొమ్మ దహనం చేసి తీవ్రంగా ఖండించారుఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర సమస్యలపై స్పందించాల్సిన విషయాలపై మాట్లాడకుండా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూడలేని బిఆర్ఎస్ నాయకులు ఏదో అలజడి సృష్టించాలని ప్రజలను తప్పుదోవ పట్టించాలని కేసీఆర్, కేటీఆర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు ఎన్నికలు జరిగి 3 సంవత్సరాలు దగ్గర అవుతున్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా ఫాం హౌస్ కి మాత్రమే పరిమితమై వాళ్ళ పార్టీ నాయకులను ప్రజా ప్రభుత్వంపై ఉసిగొలిపి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దమ్ము దైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి అభివృద్ధి మీద ప్రజా సమస్యల మీద మాట్లాడాలని అంతే కానీ ఒక దళిత స్పీకర్ కి నమేస్తే పెడితే మీకు ఏదో గౌరవం తగ్గుతుందని ఇలాంటి చిల్లర వేషాలు వేయడం సిగ్గు చేటని అన్నారు కేసీఆర్ అధికారంలోకి వస్తే దళిత ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి చేయలేదని,దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసి రాష్ట్ర ప్రజల చేతిలో ఓడిపోయి ఫాం హౌస్ లో పడుకున్నారని ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకొని నడుచుకోవాలని లేదంటే రాష్ట్రంలో మీకు పుట్టగతులుండవని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కిషాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి, బొమ్మకంటి రమేష్ వర్మ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్,ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్,జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటి శ్యామ్, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడ్య రమేష్,ములుగు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి,ములుగు మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బండి మధు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు హాజీ పాషా,మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు, చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన.. హామీల అమలేది?

**- 420 హామీలను వెంటనే అమలు చేయాలి: బీఆర్ఎస్ డిమాండ్**



**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సెప్టెంబర్ 7(**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం ఇంకా అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. బీఆర్ఎస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆదేశాలతో షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, విద్యార్థులు,ఉద్యోగులు, పేదలు,సామాన్య ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా హామీల అమలులో జాప్యం చేయడం ప్రజలను మోసం చేయడమేనని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని, ఇకనైనా కాలయాపన చేయకుండా ప్రతి హామీ అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక, కాలపరిమితి ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలు చేసిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని, మిగిలిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# స్వామివారి సన్నిధిలో వైభవంగా స్వామివారికి లక్ష పుష్పార్చన.



**యాదగిరిగుట్ట** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో సోమవారంఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు నిత్య పూజల అనంతరం ఆలయ అర్చకులు వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. స్వామి అమ్మవార్లను బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి వివిధ రంగురంగు పూలతో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు స్థానాచార్యులు కాండూరి వెంకటాచార్యులు ఉప ప్రధాన అర్చకులు లక్ష్మణచార్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఖనిజాల లీజులతో రెవెన్యూ ఆదాయం పెంచాలి.

**అధికారులకు కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం**

**మెదక్, సెప్టెంబర్ 07**
ఖనిజాల లీజుల ద్వారా ప్రభుత్వ రెవెన్యూ ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో సమావేశ హాలులో అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి రెవెన్యూ, మైనింగ్, భూముల కొలతలు, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సున్నపురాయి, మాంగనీస్, ఇనుప ఖనిజం, లిథియం తదితర ప్రధాన ఖనిజాల లీజులను కేవలం వేలం ద్వారా మాత్రమే కేటాయించేలా భారత ప్రభుత్వం 2015లో వీవీణ= చట్టాన్ని సవరించినట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా జి.ఓ.ఎం.ఎస్. నెం.26, తేదీ 31.03.2022 ద్వారా ముడి రాయి, రోడ్డు మెటల్, భవన నిర్మాణ రాయి, డోలమైట్ తదితర చిన్న ఖనిజాల క్వారీ లీజులను వేలం ఆధారంగా మంజూరు చేయడం తప్పనిసరి చేస్తూ తెలంగాణ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్, 1966ను సవరించినట్లు వివరించారు. రెవెన్యూ ఆదాయం సమకూర్చే వనరులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధాన ఖనిజాల లీజుల కేటాయింపును మరింత పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం ఈ-వేలం (వ-ాూబష్ఱశీఅ) విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఖనిజ వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు వేలం విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖనిజ బ్లాకుల గుర్తింపు, వేలం ప్రక్రియ, అవసరమైన క్లియరెన్స్‌ల పర్యవేక్షణ వంటి ప్రక్రియలను ఒకే డిజిటల్ పోర్టల్ ద్వారా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షలో ఏడీ మైన్స్ నాగరాజు, ఏడీ ల్యాండ్ సర్వే కిషన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ రంజిత్ కుమార్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ గర్జన

- మండల స్థాయి కార్యాలయాల ఎదుట ఆందోళన
- గ్రీవెన్స్ లో తహసిల్దార్ కు వినతి
- ఎమ్మెల్యేల అక్రమ అరెస్టును నిరసిస్తూ రహదారిపై ధర్నా రాస్తారోకో



**వెంకటాపూర్ (రామప్ప ) ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 ( పీపుల్స్ న్యూస్)**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో సోమవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేయటం తో పాటు కాంగ్రెస్ సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆనంతరం బిఆర్ఎస్ పార్టీ



మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో, తహసీల్దార్ లకు ప్రజావాణిలో 12 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ..గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైనేజీ, సీసీ రోడ్ల పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం నూతనంగా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలు, పట్టణాల్లో చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రత, మురుగునీటి నిర్వహణ సక్రమంగా చేపట్టడం తోపాటు పారిశుధ్య కార్మికులకు వేతనాలు, పనిముట్లు అందించాలని కోరారు. తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో శాశ్వత పరిష్కారం





చూపి పైప్ లైన్లు, మోటార్లు, నీటి ట్యాంకుల మరమ్మతులు చేపట్టాలని అన్నారు.దెబ్బతిన్న గ్రామీణ రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలన డిమాండ్ చేశారు.రైతులకు పంట సాగుకు నీళ్లు,విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలని అన్నారు. రైతు భరోసా పంటనష్టపరిహారం, పంట బీమా అర్హులైన ప్రతి రైతుకు ఇవ్వాలని, చెరువులు, కుంటలు, కాలువల మరమ్మతులు చేపట్టి సాగునీటి వసతి కల్పించాలని కోరారు. గ్రామాల్లో లో-వోల్టేజ్, విద్యుత్ అంతరాయం సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి తాగునీరు, టాయిలెట్లు, ప్రహరీ కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కోసం నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, పేదలు, వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు సంక్షేమ పథకాలు ఎటువంటి జాప్యం లేకుండా అందించాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఆర్థిక వు సహాయం అందించాలని కోరారు.ప్రతి సమస్యకు బాధ్యత వహించే శాఖనులి గుర్తించి నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారి వెంట వానాలు ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నిరసన కారులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, జిల్లా నాయకులు మల్క రమేష్, అబ్బ గోపాల్ రెడ్డి పి ఎ సి ఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, నాయకులు నర్ర భద్రయ్య, చంటి భద్రయ్య మేడ వేనా అశోక్ రామిల్ల రాజేందర్ నా నరెడ్ల విజేందర్ గాజుల శ్రీనివాస్ జాటోత్ గణేష్ డోలి రజిత శ్రీనివాస్ పోశాల వీరమల్లు దుగ్యాల రాజేశ్వరరావు చింతి రెడ్డి అనోజ్ రెడ్డి,గట్టు కుమార్, చింతం ప్రకాష్ మూల రత్నాకర్,ఈరబోయిన సాంబయ్య,అంతటి రాము , బోయిని సదయ్య, సామర్ల శంకర్, మొలుగురి మహేందర్, బగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,చిక్కుల కళ్యాణ్, మారపల్లి భద్రయ్య,మెట్టు మల్లయ్య,తోట సంపత్,బొంతల శ్రీనివాస్, మల్లపల్లి గణేష్, బుర్రమహేందర్, పోసాల రాజేందర్, నళిగంటి శ్రీకాంత్,మారేపల్లిస్వామి, పెండ్యాల జితేందర్,దుద్దిళ్ల దేవేందర్, రేణిగుంట్ల శరత్ కుమార్,సోషల్ మీడియా చిగురు దేవేందర్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు



**అడ్డగూడూర్, సెప్టెంబర్ 7 -** పాటిమట్ల క్రాస్ రోడ్ నుండి చౌలరామారానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.మరణించిన వ్యక్తి: ఊర సోమన్న (తండ్రి: రామచంద్రు), వయసు 30 ఏళ్లు, వృత్తి కూలీ, నివాసం చౌలరామారం.గాయపడిన వ్యక్తి: పెస్తం జంపన్న (తండ్రి: వెంకట్ నర్సయ్య), వయసు 30 ఏళ్లు, కులం జంగాల, నివాసం అనంతారం గ్రామం, తిరుమలగిరి.వీరిద్దరూ వెళ్తుండగా కన్వాన్‌పల్లి బస్ స్టాప్ వద్ద ఒక ఆర్టీసీ బస్సు (గుట్ట డిపో) వారి వాహనాన్ని వెనుక వైపు నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం వెనుక కూర్చున్న సోమన్న తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం నడుపుతున్న జంపన్నకు రక్తస్రావంతో కూడిన గాయాలయ్యాయి. అతన్ని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.మరణించిన వ్యక్తికి మరియు గాయపడిన వ్యక్తికి చెరొక ఆడపిల్ల ఉన్నారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# ముందస్తు అరెస్టులను ఖండించిన ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి రవీందర్



**నల్గొండ జిల్లా:** ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం హోశీ మంత్రుని నియమించాలని శిరీష కు న్యాయం జరగాలని చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున నల్గొండ వన్ టౌన్ ఎస్ఐ సైదులు గారు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది ఈ అక్రమ అరెస్టులతో భయపడేది లేదు సీఎం రేవంత్ రెడ్డి పలుశాఖలను తన దగ్గర పెట్టుకొని పరిపాలన గాడికి వదిలేస్తున్నారు కావున తన దగ్గర ఉన్న శాఖలను వెంటనే నియమించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుంది రాష్ట్ర మొత్తం అరెస్టయినా మా ఆప్ కార్యకర్తలు విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని మరియు ఆడపిల్లలకు రక్షణ కల్పించని ప్రభుత్వం సీఎం దగ్గర ఉన్న హోం శాఖను వెంటనే నియమించాలని డిమాండ్ చేస్తున్నాం హోం శాఖను నియమించే వరకు మా పార్టీ పోరాడుతూనే ఉంటుంది నిరుద్యోగ యువకులకు రెండు లక్షల ఉద్యోగులు నియమించే వరకు వరకు మా పార్టీ పోరాడుతూనే ఉంటుంది

అద్దంకి రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్గొండ జిల్లా.

# సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి...

- పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్...



**మెదక్ సెప్టెంబర్ 07** సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూభారతి 22, ఇందిరమ్మ ఇల్లు 09, పెన్షన్లు 05, ఇతర 25 మొత్తం 61 స్వీకరించారు. అనంతరం సీఎం ప్రజావాణి, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. అధికారులందరూ సమయ పాలన పాటించాలన్నారు.

# ప్రముఖ 'యూట్యూబర్ నందన'ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.



**ఇబ్రహీంపట్నం :** నందనపై లుకౌట్ నోటీసులు ఉండటంతో.. నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్న పోలీసులు.నందనను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించనున్న RGIA పోలీసులు.లండన్‌లో ఉద్యోగాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందనపై ఆరోపణలు.

# రైల్వే వంతెన కింద వేలాడుతున్న ఇనుప యాంగిల్.. ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు!

-- ఫతేనగర్ ప్రధాన రహదారిపై ప్రయాణికులు, వాహనదారుల్లో ఆందోళన

**బాలానగర్ సెప్టెంబర్ 08 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బాలానగర్ నుంచి ఫతేనగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలోని తొలి రైల్వే ట్రాక్ వంతెన కింద ఓ భారీ ఇనుప యాంగిల్ ప్రమాదకరంగా వేలాడుతూ ప్రయాణికులను, వాహనదారులను భయాందోళనకు గురిచేస్తోంది. సుమారు 10--15 రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వంతెన కింద వేలాడుతున్న ఇనుప యాంగిల్ ఎప్పుడైనా ఊడిపడి వాహనదారులు లేదా పాదచారులపై పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, చిన్న వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా వెళ్లాల్సిన



పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ఇంత ప్రమాదకరంగా వేలాడుతున్న ఇనుప నిర్మాణాన్ని ఎందుకు గుర్తించలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే బదులు, ముందుగానే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రమాదకరంగా వేలాడుతున్న ఇనుప యాంగిల్‌ను తొలగించడంతో పాటు వంతెన కింద ఉన్న ఇతర ప్రమాదకర నిర్మాణాలను కూడా తనిఖీ చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. బేగంపేట్ శ్యామలాల్ బిల్డింగ్ నివాసి బొప్పనపల్లి రాజ్‌కుమార్‌తో పాటు పలువురు స్థానికులు ఈ సమస్యను పత్రికా విలేకరి దృష్టికి తీసుకువచ్చి, అధికారులు స్పందించి ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

# ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిష్కరించాలి.

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు**











**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (పీపుల్స్ న్యూస్)**
ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు బాధ్యతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలు 9, ఇందిరమ్మ ఇండ్లు 1, పింఛన్లు 1, ఉద్యోగాలు 15, ఇతర శాఖలకు సంబంధించినవి 10 కలిపి మొత్తం 36 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలపై జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఖైదీ కోసం లంచం.. జైలర్‌కు ఏసీబీ షాక్!

**- రూ.10 వేలు తీసుకుంటూ డిప్యూటీ జైలర్, మధ్యవర్తి పట్టుబాటు**



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
జైలులో ఉన్న ఖైదీకి ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు, ములాఖత్‌లకు అవకాశం ఇవ్వడంతో పాటు మరో జైలుకు బదిలీ కాకుండా చూసేందుకు లంచం డిమాండ్ చేసిన హుజూరాబాద్ సబ్‌జైలు డిప్యూటీ జైలర్ నాంపల్లి దేవేందర్ ఏసీబీ వలలో చిక్కారు. ఆయన తరపున రూ.10 వేల లంచం స్వీకరిస్తున్న పెట్రోల్ బంక్ ఆపరేటర్ రావుల హరీష్‌ను కూడా అధికారులు పట్టుకున్నారు.హుజూరాబాద్‌లోని ఇండియన్ ఆయిల్ సబ్‌జైలు పెట్రోల్ బంక్ వద్ద సెప్టెంబర్ 7న సాయంత్రం 5.45 గంటలకు కరీంనగర్ ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ట్రాప్ నిర్వహించారు. ఖైదీకి మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ములాఖత్‌లకు అనుమతించడం, ఖమ్మం జైలుకు బదిలీ కాకుండా చూడడం కోసం రూ.10 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ వెల్లడించింది.డిప్యూటీ జైలర్ సూచనల మేరకు హరీష్ లంచం తీసుకున్న సమయంలో ఏసీబీ అధికారులు అతడిని పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని రసాయన పరీక్షలు నిర్వహించగా రెండు చేతుల వేళ్లకు పాజిటివ్ ఫలితాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కరీంనగర్‌లోని ఎస్పీఈ, ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు తరలించారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ ప్రజలకు సూచించింది.

# సెప్టెంబర్ 9న వరంగల్ జిల్లా కేంద్రంగా జరుగు ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి జాతీయ కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయండి.

**వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి**





**వరంగల్ /ఖమ్మం /సెప్టెంబర్07/(పీపుల్స్ న్యూస్ )**
సెప్టెంబర్ 9వ తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగు ఎంఆర్పీఎస్ ఎంఎస్పి జాతీయ కార్యవర్గ సమావేశాల ను జయప్రద చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జి వంగూరు అనంతపురం మాదిగ పిలుపునిచ్చినారు నేడు పర్వతగిరి మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన మండల కమిటీల నిర్మాణ సదస్సు మండల ఇన్చార్జి అయిత రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ జాతీయ కార్యవర్గ సమావేశాలు సమాజంలోని సమస్త వర్గాల ప్రజల కొరకు సమ సమాజ నిర్మాణ స్థాపన కోసం జరిగే ఈ మల్లి దశ ఉద్యమ పోరాటానికి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరినారు మహనీయులు కలలు కన్నా వారి ఆశయ సాధనాల కోసం జరుగుతున్న ఈ మలిదశ ఉద్యమం సమాజంలోని సమస్త వర్గాల ప్రజల సామాజిక ఆర్థిక అసమానతలను అధిగమించే దిశగా ఈ ఉద్యమం కొనసాగుతుందని పీడిత వర్గాల ప్రజల విముక్తి ప్రధాన ధ్యేయంగా ఈ ఉద్యమం కొనసాగుతుందని ఆనందరావు మాదిగ స్పష్టం ఛచ్చేసినారు వరంగల్ జిల్లా కేంద్రంగా జరుగు ఈ జాతీయ కార్యవర్గ సమావేశాలకు రద్దయిన మండల కమిటీల జిల్లా కమిటీల మరియు రాష్ట్ర జాతీయ కమిటీల బాధ్యులు గతంలో ఉద్యమంలో కొనసాగిన ఉద్యమకారులు వారు ఏ స్థాయి నాయకులైనా సరే పార్టీలకతీతంగా ఉండి ఉద్యమ ప్రయోజనాల ను ఆశించి నిలకడగా ఉన్న నాయకులు మాత్రమే ఈ సమావేశాలలో పాల్గొనటానికి అవకాశం ఉందని ఆనందరావు మాదిగ స్పష్టం షచేసినారు ఈ నిర్మాణ కమిటీల సదస్సులో వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ భారతి గిరి మాజీ మండల అధ్యక్షులు బర్ల ముగ్గు చర్ప ఆఇయాకయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ పర్వతగిరి టౌన్ అధ్యక్షులు చిన్నపల్లి ఎంకన్న మాదిగ బోట్ల కుమార్ మాదిగ మాసాని రమేష్ మాదిగ చిన్నపాక శ్రీనివాస్ మాదిగ జిల్లా కనకయ్య మాదిగ చిన్నపాక శ్రీకాంత్ మాదిగ పసుల శ్రీనివాస్ మాదిగ మాసాని గిరిబాబు మాదిగ మహంకాల్ల శ్రీనివాస్ మాదిగ నక్క రాజు మాదిగ గద్దల సంపత్ మాదిగ రవి మాదిగ దేవరాజ్ మాదిగ సంకినేని సునీల్ మాదిగ కే భాస్కర్ మాదిగ అక్కలపల్లి ఏకయ్య మాదిగ మంద రవీంద్ర మాదిగ బొక్కల భరత్ మాదిగ పోలేపాక కళ్యాణ్ మాదిగ రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు

**- రూ.20 వేల జరిమానా విధించిన న్యాయస్థానం**

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**



భార్యను గొంతు నులిమి హత్య చేసిన కేసులో నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని పదో అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు నిందితుడు పొన్న నాగేశ్వరరావు అలియాస్ నాగేష్ (47)ను దోషిగా నిర్ధారించి జీవిత ఖైదుతో పాటు రూ.20 వేల జరిమానా విధించింది.పోలీసుల వివరాల ప్రకారం.. నాగేశ్వరరావు 2004లో పి. కల్పనను వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ, ఆర్థిక సమస్యల కారణంగా దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. భర్త వేధిస్తున్నాడంటూ కల్పన గతంలో ఫిర్యాదులు కూడా చేసినట్లు పోలీసులు తెలిపారు. 2017 దసరా సమయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన వివాదాలతో దంపతుల మధ్య విభేదాలు మరింత పెరిగాయి. 2017 అక్టోబర్ 5న సిగరెట్ విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ సమయంలో నాగేశ్వరరావు భార్యపై దాడి చేసి విధులకు వెళ్లాడు. అనంతరం ఇంటికి తిరిగి వచ్చి మరోసారి గొడవకు దిగాడు. ఆ సమయంలో ఆమె గొంతును చేతులతో నులిమి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 685/2017 కింద ఐపీసీ 302 సెక్షన్‌లో కేసు నమోదైంది. అక్టోబర్ 7న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో సాక్షుల వాంగ్మూలాలతో పాటు వైద్య ఆధారాలను సేకరించగా, కల్పనది హత్యాత్మక మరణమని నిర్ధారణ అయింది. దర్యాప్తు పూర్తిచేసి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు.పూర్తిస్థాయి విచారణ అనంతరం న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు, రూ.20 వేల జరిమానా విధించింది. కేసులో దర్యాప్తు అధికారి జి.వి. రమణ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, నార్సింగి డివిజన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. కృష్ణమూర్తి సమర్థవంతంగా వాదనలు, దర్యాప్తు చేపట్టడంతో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేశారని డీసీపీ క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి తెలిపారు.

# లైసెన్సులు లేకుండా వ్యాపారాలా.. చర్యలు తప్పవు

**-బార్లు, పబ్స్‌లో నిబంధనల ఉల్లంఘనపై సైబరాబాద్ సీపీ హెచ్చరిక**





**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్స్, హుక్కా సెంటర్ల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ హెచ్చరించారు. సోమవారం సీపీ కార్యాలయ ఆడిటోరియంలో వ్యాపార సంస్థల యజమానులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.
ప్రతి సంస్థకు అవసరమైన లైసెన్సులు, ఫైర్ డిపార్ట్‌మెంట్, సీఏంసీ, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ తదితర అనుమతులు తప్పనిసరిగా ఉండాలని సీపీ స్పష్టం చేశారు. జ్రూమీ పోర్టల్ ద్వారా పొందిన లైసెన్సుల గడువు ముగిసిన వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

**అనుమతులు లేకుంటే మూసివేతేనా?**

కమిషనరేట్ పరిధిలో పెద్ద సంఖ్యలో హోటల్స్, రెస్టారెంట్లు, పబ్స్ నిర్వహిస్తున్నప్పటికీ, వాటిలో కొన్నింటికి సరైన లైసెన్సులు, అనుమతులు లేవని గుర్తించినట్లు సీపీ తెలిపారు. చెల్లుబాటు అయ్యే అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు.
పబ్స్, బార్లలో నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కార్యకలాపాలు కొనసాగించరాదని, మద్యం విక్రయాలు సహా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించినా నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తామని హెచ్చరించారు. మైనర్లను బార్ అండ్ రెస్టారెంట్లలోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు.

**ప్రముఖుల పేర్లు చెప్పినా మినహాయింపు లేదు**

రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులమని, ప్రముఖుల బంధువులమని చెప్పుకుని సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించే వారికి ఎలాంటి ప్రత్యేక మినహాయింపులు ఉండవని సీపీ స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

**గ్యాంగ్ వార్‌లు.. డ్రగ్స్‌పై నిఘా**

బార్లు, పబ్స్‌లో గ్యాంగ్‌ల మధ్య గొడవలు, ఘర్షణలకు అవకాశం లేకుండా యాజమాన్యాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల వినియోగం, విక్రయాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

**హుక్కా నిర్వహిస్తే కఠిన చర్యలు**

తెలంగాణలో హుక్కా కార్యకలాపాలు నిషేధించబడిన నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ హుక్కా సెంటర్లు నిర్వహించరాదని సీపీ స్పష్టం చేశారు. జుయూరా చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం ఉల్లంఘనలకు గరిష్టంగా 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.2 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.వ్యాపారాలను అడ్డుకోవడం సైబరాబాద్ పోలీసుల ఉద్దేశం కాదని, చట్టబద్ధంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వహించే సంస్థలకు పోలీసుల సహకారం ఉంటుందని సీపీ తెలిపారు. అయితే నిబంధనలను తుంగలో తొక్కే సంస్థలపై మాత్రం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సిబ్బంది ఆధార్, గుర్తింపు పత్రాలు, వయస్సు ధృవీకరణ వివరాలు తప్పనిసరిగా నిర్వహించాలని యాజమాన్యాలకు సూచించారు.సమావేశంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సీ.హెచ్. శ్రీనివాస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్ పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలు



**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడు మహ్మద్ ఖలీల్ (34)ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. జతీ.చీశీ.233/2016లో ఐపీసీ 307, 354, 452 సెక్షన్ల కింద నమోదైన కేసులో విచారణ అనంతరం ఎ× అదనపు సెషన్స్ జడ్జి నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధించారు.సమర్థవంతమైన దర్యాప్తు, న్యాయపరమైన చర్యల ఫలితంగానే నిందితుడికి శిక్ష పడిందని పోలీసులు తెలిపారు.

## శ్రీ నేనావత్ బాలు నాయక్ ఆదేశాలు: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలి - పొట్ట ప్రభు డిమాండ్



**దేవరకొండ 07 సెప్టెంబర్ :** శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేతపై అత్యంత హేయంగా, అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే శాసనమండలి నుంచి సస్పెండ్ చేయాలని దేవరకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు పొట్ట ప్రభు డిమాండ్ చేశారు. దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు ఆయన ఈ డిమాండ్ను గట్టిగా వినిపించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఒక దళిత నాయకుడిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు అత్యంత క్షమించరానివని మండిపడ్డారు. దళితులను, దళిత ప్రతినిధులను కించపరిచేలా మాట్లాడటం బీఆర్ఎస్ నేతల అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.?ఇకపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద గానీ, నాయకుల మీద గానీ బీఆర్ఎస్ శ్రేణులు ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని పొట్ట ప్రభు హెచ్చరించారు. కార్యకర్తలకు, నాయకులకు ఎవరికైనా ఇబ్బంది తలపెడితే కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దహనం

**- జగద్గిరిగుట్టలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**





**హైదరాబాద్, సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నల్లచొక్కాలు ధరించి అసెంబ్లీకి వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. పోలీసులతో బీఆర్ఎస్ నేతలు ఘర్షణకు దిగడంతో పాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనను నిరసిస్తూ పీసీసీ, పీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మహేష్ కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట భూదేవి హిల్స్ పరిధిలో సోమవారం బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, టాటా మధు దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి డా. గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర వైస్ చైర్మన్, జిల్లా చైర్మన్ కవ్వాలి చంద్రయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమంలో ఇదీ= బి-బ్లాక్ నియోజకవర్గ అధ్యక్షుడు సోల్మన్ రాజు, 280వ డివిజన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, 295వ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ షరీఫ్, 289బి డివిజన్ అధ్యక్షుడు గడ్డం ప్రసాద్‌తో పాటు మాజీ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, కౌసల్య, మాధవి రెడ్డి, లలిత, యువరాజ్, సోమేష్, రాహేష్, ధనుష్, భూని, సన్నీ, మనీష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**- ఆశా వర్కర్ల మధిర డివిజన్ కార్యదర్శి రా మా నా సరోజిని**



**బోనకల్ సెప్టెంబర్ 7**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాంగనే ఆశా వర్కర్లకు 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు ఆశా వర్కర్లకు ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 8వ తేదీన ఆశ వర్కర్లు చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్న జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కొంగర వెంకటరమణ ఎల్ రమాదేవి అరుణ రాణి పద్మ తదితరులు పాల్గొన్నారు

# అర్హులకు సంక్షేమ పథకాలు ఎప్పుడు?

**కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నిరసన**









**కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో వారం రోజులుగా చేపడుతున్న నిరసనల్లో భాగంగా ఆరో రోజు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని చింతల్, జీడిమెట్ల, గాజులరామారం, దుండిగల్, కొంపల్లి, నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయాల వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఆయా కార్యాలయాల్లో ఉప కమిషనర్లను కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు.
జీడిమెట్లలో ఉప కమిషనర్ శంకర్ సింగ్, చింతల్‌లో స్పందన, గాజులరామారంలో వెంకట్ రాములు, కొంపల్లిలో లావణ్య, దుండిగల్‌లో మణికరణ్, నిజాంపేట్‌లో మణికరణ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. హామీలన్నీ అమలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మహిళలకు రూ. 2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీలు, రైతు భరోసా, పంటలకు బోనస్, రైతు కూలీలకు ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, పెండింగ్ ఫీజుల చెల్లింపు, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం, అర్హులకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు డిక్లరేషన్లను అమలు చేయడంతో పాటు బస్తీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ హామీల అమలుపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం ఆపాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.






**మెదక్ సెప్టెంబర్ 07**
అర్ధ వార్షిక తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సోమవారం ఈవీఎం (EVM) గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఎన్నికల సూపరెండెంట్ గఫర్, విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

# కీసరలో DRDO వద్ద మాక్ డ్రిల్

**- భద్రతా ఏర్పాట్లపై అధికారుల సమీక్ష**









**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
కీలక స్థావరాల భద్రతలో భాగంగా కీసరలోని DRDO ప్రాంగణం వద్ద భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సన్నద్ధతను సమీక్షించారు. ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా కీలక స్థావరాల వద్ద నిరంతర అప్రమత్తతతో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ఠ ఏర్పాట్లు

**సఫిల్‌గూడ, బండ్లగూడ చెరువుల వద్ద ఏర్పాట్లపై ఏసీపీ పరిశీలన**





**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మల్కాజిగిరి ఏసీపీ సఫిల్‌గూడ, బండ్లగూడ చెరువులను పరిశీలించారు. నిమజ్జన ఊరేగింపు మార్గాలను తనిఖీ చేసి గుంతలు, దెబ్బతిన్న రహదారులు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలను గుర్తించారు. ఎంఎంసీ సమన్వయంతో అవసరమైన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సఫిల్‌గూడ చెరువు వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్‌ను కూడా పరిశీలించి భద్రత, సమన్వయ ఏర్పాట్లను సమీక్షించారు. భద్రతకు ప్రాధాన్యం.. ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్

**మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు**








**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసులు విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలతో పాటు సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. "మీ సురక్ష", "నేను సైతం 2.0" కార్యక్రమాల ద్వారా పోలీసులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ భద్రతపై భరోసా కల్పించడంతో పాటు నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వాహనాల తనిఖీల ద్వారా రోడ్డు భద్రతను పర్యవేక్షిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా కొనసాగించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.

# డీజేలకు దూరంగా.. ప్రశాంతంగా గణేష్ వేడుకలు




**లక్షెట్టిపేట సెప్టెంబర్ 7**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్షెట్టిపేటకు చెందిన పలువురు డిజే నిర్వాహకులను తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని శోభాయాత్రలో కూడా డీజేలు పెట్టకూడదని భక్తి శ్రద్ధలతో శాంతియుత వాతావరణం లో గణేష్ పండుగను జరుపుకోవాలని పోలీసులు సూచించారు. గణేష్ మండప నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో పూర్తి వివరాలు పొందుపరచాలన్నారు. మండపాల వద్ద సినిమా పాటలు పెట్టడం, జూదం ఆడటం లాంటివి చేయకూడదని ముఖ్యంగా భారీ సౌండ్ వచ్చే బాక్స్ ఎట్టి పరిస్థితుల్లో పెట్టకూడదని పోలీసులు సూచించారు. డీజే నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించి డీజేలు పెట్టిన శోభాయాత్రలు డీజెలు పెట్టిన శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది...

# నిర్మాణంపై ప్రశ్నలు..

## టౌన్ ప్లానింగ్ అధికారుల వివరణ ఎక్కడ?

**- అనుమతులు, నిబంధనలపై స్థానికుల సందేహాలు.. ఏసీపీ నుంచి స్పందన కరువు**

**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్కిల్--57 పరిధిలో చిత్తారమ్మ ఆలయం ఎదురుగా కొనసాగుతున్న ఓ నిర్మాణంపై స్థానికులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి మంజూరైన అనుమతులు, వాటికి అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు. నిర్మాణ స్వరూపం, భవన అనుమతులకు సంబంధించిన అంశాలపై స్థానికుల్లో చర్చ జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు దీనిపై పరిశీలన చేసి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై టౌన్ ప్లానింగ్ ఏసీపీ వివరణ కోరగా ఇప్పటివరకు స్పందన లభించలేదు. అధికారుల వివరణ అందిన తర్వాతే నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, నిబంధనల అమలు తదితర అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వాస్తవాలు వెల్లడించాలని స్థానికుల విజ్ఞప్తి. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? ఏవైనా ఉల్లంఘనలు ఉన్నాయా? అనే విషయాలను సంబంధిత అధికారులు స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల వివరణ లేకపోవడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, "పైసలు కొట్టు.. ఇల్లు కట్టు" అన్న ప్రచారానికి వాస్తవ ఆధారాలు ఉన్నాయా లేదా అన్నది కూడా అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.



మల్లారెడ్డి నగర్ ఫేస్ 2 ప్రాంతంలో అనుమతి మించి అక్రమ నిర్మాణం.



సీతారామ దేవాలయం ట్రైన్స్ ఆపోజిట్ అక్రమ సెల్లార్ కమర్షియల్ భవనం నిర్మాణం.



సూరారం శ్రీకృష్ణ నగర్ వద్ద అక్రమ నిర్మాణం.









# తెలంగాణలో 'సర్' పొడిగింపు.. ఆఖరు తేదీ ఎప్పుడంటే..?

తెలంగాణలో మరోసారి 'సర్' గడువును ఎన్నికల సంఘం పొడిగించింది. ఆఖరు తేదీ సమీపిస్తున్న వేళ ఓటరు జాబితాలో సవరణలు చేసుకునేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకూ అవకాశమిచ్చింది. సర్ నోటీసులకు ధ్రువపత్రాలను సమర్పించి తమ ఓటును కాపాడుకునేందుకు ఈ గడువు ఇచ్చింది. నవంబర్ 9వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తామని ఈసీ వెల్లడించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి ఓ ప్రకటన విడుదల చేశారు.
ఓటర్ జాబితాలో పేరున్నా.. సర్ నోటీసులు అందుకున్న వారికి ఎన్నికల సంఘం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో మరోసారి సర్ గడువును పొడిగించింది ఈసీ. సర్ నోటీసులు, అభ్యంతరాల స్వీకరణ, బీఎల్‌వోలకు ధ్రువపత్రాల సమర్పణలో జాప్యం జరుగుతున్నందున తుది గడువును అక్టోబర్ 7వ తేదీ వరకూ పెంచింది. సర్ నోటీసులు, ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణకు నవంబర్ 5వ తేదీ వరకు సమయమిచ్చింది. నవంబర్ 9వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# దేవరకొండలో ఘనంగా 'ప్రజా పాలనకు 1,000 రోజులు' వేడుకలు.. నేడు భారీ బైక్ ర్యాలీ

**దేవరకొండ 07 సెప్టెంబర్ :**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం 1,000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, దేవరకొండ నియోజకవర్గంలో మంగళవారం భారీ మహా బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.?నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి సుమారు 3,000 బైకులతో ఈ మహా ర్యాలీ అత్యంత వైభవంగా చేపట్టనున్నారు. "ప్రజల కోసం.. ప్రజలతోనే.. ప్రజా పాలన" అనే నినాదంతో సాగే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన శ్రేణులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రారంభం: ఉదయం 11:00 గంటలకు దేవరకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఎమ్మెల్యే గారి నివాసం, మార్కెట్ యార్డు) వద్ద ర్యాలీ ప్రారంభమవుతుంది. ముగింపు: దేవరకొండ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగుతుంది.నియోజకవర్గంలోని అన్ని మండలాల శ్రేణులు ఉదయం 11 గంటలకు మార్కెట్ యార్డు వద్దకు చేరుకుని, అభివృద్ధి ప్రస్థానంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను చాటే ఈ మహా ర్యాలీని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.




# ఉద్యోగాల పేరిట మోసం.. యూట్యూబర్ నందన అరెస్ట్..!



**సైబరాబాద్**
తెలుగులో ప్రముఖ యూట్యూబర్ అన్నె రమా నందన()ను పోలీసులు అరెస్ట్ చేశారు. లండన్ వీసాతో పాటు ఉద్యోగాల ఇప్పిస్తామని మోసాలకు పాల్పడిన కేసులో ఆమెను శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. నందన దంపతులపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు ఎయిర్‌పోర్టులో దిగగానే పాస్‌పోర్టు స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నారు.లండన్ ఉంటూ 'నందూస్ వరల్డ్' యూట్యూబ్ ఛానెల్ ద్వారా పాపులరైన నందన పలువురికి ఉద్యోగాల ఆశ చూపి లక్షలు కాజేశారని ఆరోపణలున్నాయి. తమకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశచూపి నందన మోసం చేసిందని ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. దాంతో, ఆమెపై లుకౌట్ నోటీసులు ఇచ్చారు పోలీసులు. సోమవారం ఆమె శంషాబాద్ విమానాశ్రయంలో దిగగానే అరెస్ట్ చేసి.. ఇబ్రహీంపట్నం పీఎస్‌కు తరలించారు.

# కాంగ్రెస్ అసమర్థ పాలనకు చరమగీతం తప్పదు

**వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు: మాజీ కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్**




**హైదరాబాద్ : సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం దగ్గరపడిందని అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దగా చేస్తూ పాలన సాగిస్తోందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మనోహర్, వసంత, నర్సింగ్, శ్రీధర్, మహమ్మద్, దేవయ్య, అమర్, అయోధ్య, అల్లాబక్షు, మహేందర్, రామప్ప, సత్యనారాయణ, చిన్న, కళావతి, మహేశ్వరి పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించం

**●బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులు కేటాయించాలి**

**●యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్**



**మేడ్చల్--మల్కాజిగిరి : సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
విద్యారంగంపై ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని వీడాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో చంద్రకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల విద్యా ప్రమాణాలపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత బడ్జెట్లలో విద్యారంగానికి తగిన ప్రాధాన్యత దక్కలేదని విమర్శించారు. ప్రస్తుత బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను సకాలంలో విడుదల చేయాలని కోరారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని చంద్రకాంత్ హెచ్చరించారు.

# ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా అడ్డగుట్టలో రాస్తారోకో**







**అడ్డగుట్ట : సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్నది ప్రజా పాలన కాదని, రాక్షస పాలన అని అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ ఆరోపించారు. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం అడ్డగుట్టలోని చంద్రయ్య హోటల్ వద్ద ఆమె ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శాంతియుతంగా నిరసన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తూ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడటం బీఆర్ఎస్ పార్టీకి కొత్తేమీ కాదని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, మనోహర్, శ్రీనివాస్ గౌడ్, వసంత, దాసరి శ్రీనివాస్, మహమ్మద్, దేవయ్య, నరేష్, అమర్, వడ్లూరి రవి, మోహన్, అల్లా బక్షీ, అయోధ్య, నర్సింగ్, నిశాంత్, శ్రీధర్, రామప్ప, శ్రీశైలం, మహేందర్, సత్యనారాయణ, కళావతి, చిన్న, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బోరంపేటలో కారులో వ్యక్తి సజీవదహనం

**ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక అనుమానం**



**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
బోరంపేటలో ఓపెన్ ఏరియాలో కారులో వ్యక్తి మృతదేహం కాలిపోయిన ఘటన సోమవారం ఉదయం కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం (సెప్టెంబర్ 7) ఉదయం సుమారు 7 గంటల సమయంలో రుద్ర కన్స్ట్రక్షన్స్ సమీపంలోని ఓపెన్ ఏరియాలో కారు మంటల్లో కాలిపోతున్నట్లు సమాచారం అందింది. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, మంటల్లో ఉన్న కారులో ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. మృతుడిని బౌరంపేటలోని ప్రణీత్ ప్రణవ్ వుడ్స్‌లో నివాసం ఉంటున్న కార్తీక్ (40)గా గుర్తించారు. ఆయన లాండ్రీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కార్తీక్‌కు కొంతకాలంగా ఆరోగ్య, ఆర్థిక సమస్యలు ఉన్నట్లు, భార్య కూడా గత రెండున్నరేళ్లుగా దూరంగా ఉంటున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే మృతికి ఖచ్చితమైన కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఘటనపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# ప్రభుత్వ భూముల్లో కబ్జాలు తొలగించాలి

**ప్రజావాణిలో తహసీల్దార్‌కు వినతిపత్రం**






**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ భూముల్లో కొనసాగుతున్న అక్రమ కబ్జాలను వెంటనే తొలగించి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహా ఆది జాంబవ దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఎర్ర యాకన్న డిమాండ్ చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర యాకన్న మాట్లాడుతూ.. జగద్గిరిగుట్ట సర్వే నంబర్ 348/1లో రాత్రికి రాత్రే అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు తక్షణమే స్పందించి కబ్జాలను అడ్డుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, అక్రమ కబ్జాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మరిన్ని ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్వాల్ భాస్కర్, ఉపాధ్యక్షులు వల్లూరి బాబు, జాయింట్ సెక్రటరీ సోమారపు రాజు, సభ్యులు అచ్చిగళ్ల రమేష్ పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట నూతన ఇన్‌స్పెక్టర్‌కు శుభాకాంక్షలు

**మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన మహా ఆది శంభవ దేవాలయ కమిటీ ప్రతినిధులు**




**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ సురేష్‌ను శ్రీ మహా ఆది శంభవ దేవాలయ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సురేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా కృషి చేయాలని కమిటీ ప్రతినిధులు ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో ఇన్‌స్పెక్టర్ సురేష్ విజయవంతంగా రాణించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఎర్ర యాకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్వాల్ భాస్కర్, ఉపాధ్యక్షుడు వల్లూరి బాబు, సలహాదారు డప్పు రామస్వామి, జాయింట్ సెక్రటరీ సోమారపు రాజు, సభ్యుడు కచిగళ్ల రమేష్ (భట్టి) తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డా. దివ్యమూర్తికి రవీంద్రభారతిలో ప్రతిభా సేవా పురస్కారం




**ఖమ్మం/సెప్టెంబర్ 07/(పీపుల్స్ న్యూస్)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. దివ్యమూర్తికి హైదరాబాదులోని సైఫాబాద్ లో గల రవీంద్రభారతిలో ప్రతిభా సేవా పురస్కారం లభించింది. ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురువులకు వందనం కార్యక్రమంలో ప్రతిభా సేవా పురస్కారాన్ని దివ్యమూర్తికి అందజేశారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ రంజిత్ చేతుల మీదుగా ఈ యొక్క పురస్కారాన్ని దివ్య మూర్తి అందుకున్నారు. దివ్యమూర్తి యొక్క ప్రతిభను గుర్తించి మరియు అతను చేస్తున్న సేవను గుర్తించి ఈ యొక్క ప్రతిభా సేవా పురస్కారాన్ని ప్రకటించినట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. తదనంతరం దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం మరియు సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని ఇప్పటివరకు తనకు 81 అవార్డులు వచ్చాయని 145 వేదికల మీద సన్మానాలు జరిగాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, దివ్యమూర్తి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు విత్తన గణపతి

**- మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డికి విత్తన గణపతి అందజేత**



**శేర్లింగంపల్లి : సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన విత్తన గణపతిని చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో-ఫౌండర్ రాఘవేందర్ యాదవ్ అందజేశారు. పర్యావరణ హితంగా గణేశ్ ఉత్సవాలను నిర్వహించాలనే ఉద్దేశంతో విత్తన గణపతిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విగ్రహాన్ని నిమజ్జనం చేసిన అనంతరం అందులోని విత్తనాలతో మొక్కలు పెంచే అవకాశం ఉండటంతో పర్యావరణ పరిరక్షణకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ములుగు జిల్లా కన్వీనర్‌గా బోనాల శ్రీనాథ్ నియామకం

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07( పీపుల్స్ న్యూస్)**




ఖమ్మం పట్టణంలో ఈ నెల 5, 6 తేదీలలో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎ బి వి పి) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ములుగు జిల్లా కన్వీనర్‌గా బోనాల శ్రీనాథ్ నియమితులయ్యారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని కల్పించడం వంటి అంశాల్లో ఏబీవీపీ చేస్తున్న కార్యక్రమాలను ములుగు జిల్లాలో మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని బోనాల శ్రీనాథ్ తెలిపారు. తనపై నమ్మకంతో ములుగు జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ములుగు జిల్లాలోని విద్యార్థులను సంఘటితం చేసి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ఏబీవీపీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు బోనాల శ్రీనాథ్

# జీవో 97 రద్దు చేయాల్సిందే

**- హై లెవల్ కమిటీ నుంచి కేకే, నవీన్ మిట్టల్‌ను తొలగించాలి: పాలిటెక్నిక్ జేఏసీ**






**హైదరాబాద్: సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలిగించేలా ఉన్న జీవో 97ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ డిమాండ్ చేశారు. జీవో 97పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన హై లెవల్ కమిటీ నుంచి కేకే, నవీన్ మిట్టల్‌ను తొలగించాలని కోరారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 30 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రతినిధులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరవెల్లి జగన్, జనార్దన్, అక్షయ్, విశాల్ మాట్లాడుతూ.. జీవో 97పై ఆందోళన చేస్తున్న విద్యార్థులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన హై లెవల్ కమిటీ చర్చలకు పిలిచి, వారు లేవనెత్తిన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా బెదిరించడం సరికాదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ బిడ్డలంతా పాల్గొన్నట్టే పాలిటెక్నిక్ విద్యార్థులు, ఉద్యోగులు సైతం తమ హక్కుల కోసం పోరాటంలో ఉన్నారని తెలిపారు. జీవో 97పై మంత్రి వివేక్, విద్యా కమిషన్ మాజీ చైర్మన్ ఆకునూరి మురళి, కమిటీ చైర్మన్ కేకే భిన్నంగా మాట్లాడుతున్నారని, విద్యార్థుల సందేహాలకు మాత్రం సరైన సమాధానాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు నష్టం కలిగించిన నవీన్ మిట్టల్‌ను వెంటనే హై లెవల్ కమిటీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. జీవో 97పై అసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలని కోరారు. కమిటీ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం మానుకోవాలని, అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 97 రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థులు విశాల్ విక్కి, సిరి, ప్రణిత, అమూల్య, కీర్తన, జ్ఞానదీప్, ధీరజ్, పరమేష్, రాబిన్, సాత్వికతో పాటు 70 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన

**- జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 ( పీపుల్స్ న్యూస్)**
వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలను తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఏ ఈ ఎస్, టి జి పి సి బి నోడల్ ఆఫీసర్ ములుగు అరుణ దేవి, డి పి ఆర్ ఓ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలకు పటిష్ట భద్రతా ప్రణాళిక

- **మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు అప్రమత్తంగా ఉండాలి: డీజీపీ సీవీ ఆనంద్**
- **సెప్టెంబర్ 14న ఉత్సవాలు ప్రారంభం.. 25న నిమజ్జనం**






**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డీజీపీ సీవీ ఆనంద్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డీజీపీ కార్యాలయం నుంచి రాష్ట్రంలోని ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 14న ప్రారంభమయ్యే గణేశ్ ఉత్సవాలు 25న నిమజ్జనంతో ముగియనున్న నేపథ్యంలో మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జన కార్యక్రమం వరకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

**ఆన్‌లైన్‌లో మండపాల వివరాలు**
గణేశ్ మండపాల వివరాలను నమోదు చేసి నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డీజీపీ తెలిపారు. మండపాల ప్రదేశం, నిర్వాహకులు, కమిటీ సభ్యులు, నిమజ్జన వాహనాల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్‌హెచ్‌ఓలకు ప్రత్యేక లాగిన్‌లు అందించినందున మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సీపీలు, డీసీపీలు, ఎస్పీలు మండపాలను స్వయంగా సందర్శించి పాయింట్ బుక్స్‌లో పరిశీలన వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.

**విద్యుత్తు, ట్రాఫిక్‌పై నిఘా**
మండపాల వద్ద విద్యుత్తు భద్రత, అగ్నిప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీ సూచించారు. విద్యుత్తు, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు స్వచ్ఛంద కార్యకర్తలను ఏర్పాటు చేసుకునేలా చూడడంతోపాటు సీసీ కెమెరాలు, క్యూల నిర్వహణకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**నిమజ్జన మార్గాలపై ముందస్తు ప్రణాళిక**
గణేశ్ నిమజ్జన మార్గాలు, రహదారులు, వంతెనలను ముందుగానే గుర్తించి వాటి సామర్థ్యాన్ని పరిశీలించాలని డీజీపీ సూచించారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బాంబ్ డిస్పోజల్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను వినియోగించాలని ఆదేశించారు.

**జియో ట్యాగింగ్‌తో నిరంతర పర్యవేక్షణ**
గణేశ్ మండపాల ప్రాంతాలను జియో ట్యాగింగ్ చేసి భద్రతా ఏర్పాట్ల వివరాలను నమోదు చేయాలని డీజీపీ సూచించారు. జియో ట్యాగింగ్, తనిఖీల వివరాలను టీజీ-కాప్ ప్లాట్‌ఫాంలో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

**ఉత్సవ కమిటీలతో సమన్వయం**
గణేశ్ ఉత్సవ కమిటీలు, శాంతి కమిటీలతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డీజీపీ సూచించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ ఇవ్వాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలపై నిరంతర నిఘా ఉంచి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, ఉత్సవ కమిటీలు, ప్రజల సమన్వయంతో గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీ టెక్నికల్ సర్వీసెస్ వి.వి. శ్రీనివాసరావు, ఐజీ ఇంటెలిజెన్స్ కార్తికేయ, ఐజీ మల్టిజోన్-1 చంద్రశేఖర్‌రెడ్డి, టీస్పార్క్ ఎస్పీ రూపేష్, ఏఐజీ రమణకుమార్, హైదరాబాద్ డీసీపీ అవినాష్‌కుమార్, డీసీపీ విక్రాంత్‌కుమార్ సింగ్‌తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (పీపుల్స్ న్యూస్)**
కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ తాత మధును సస్పెండ్ చేయాలని డిమాండ్

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా అభిషేక్ మాదిగ

**మేడిపల్లి : ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**



మేడ్చల్ జిల్లా,మేడ్చల్ నియోజకవర్గంమేడిపల్లి మండల నూతన ఎమ్మార్పీస్ మండల కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. స్థానిక మేడిపల్లి మండల అధ్యక్షుడిగా కటపాక అభిషేక్ మాదిగను నియమించినట్లు సభ్యులు తెలిపారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, జరుగుతున్న సంస్థాగత నిర్మాణాల్లో భాగంగా నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించినట్లు మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ తెలిపారు. అధ్యక్షుడు బండారి సాయి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, ఉద్యమాన్ని బలోపేతం చేసి రానున్న రోజుల్లో ప్రజా సమస్యలమీద సాంఘిక , ఆర్థిక , సామాజిక అసమానతలు లేకుండా ,పూలే , అంబేద్కర్ , జగ్జీవన్ , కాన్షీరాం లా ఆశయాలు సాధనకై సమసమాజ స్థాపనకై నూతన నాయకులుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మేడిపల్లి మండల కేంద్రంగా పని చెయ్యాలని సమిష్టగా అందరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధికార ప్రతినిధిగా ప్రేమ్ మాదిగ , ప్రధాన కార్యదర్శిగా శివ , శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా ఉపేందర్ , రాహుల్ , విక్రమ్ కార్యదర్శులుగా విజయ్ , రేవంత్ సలహాదారులుగా వెంకటేష్ యాసరం మరియు కార్యవర్గ సభ్యులని ఎన్నుకోవడం జరిగింది.

# నగర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మేకల శ్యామ్ ఘనంగా జన్మదిన వేడుకలు

**బాలానగర్ సెప్టెంబర్ 08 ( పీపుల్స్ న్యూస్)**
మేడ్చల్ మల్కాజ్గిరి నగర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మేకల శ్యామ్ జన్మదిన వేడుకలను నగర దళిత సంఘం నాయకులు, ప్రకాశ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గా కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్‌కు నాయకులు, అభిమానులు, సంఘాల ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించి, శ్యామ్‌కు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు కె. సురేష్, నగర మాల సంఘం సీనియర్ నాయకులు కొండ కిరణ్ కుమార్, బేగంపేట గౌడ సంఘం నాయకులు కిషోర్ గౌడ్, బేగంపేట డివిజన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేకల శ్యామ్ ప్రజా సమస్యలపై, దళితుల హక్కుల



పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తూ సామాజిక సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఆయనకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు, ఆయురారోగ్యాలు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పలువురు నాయకులు, కార్యకర్తలు, శ్యామ్ సన్నిహితులు పాల్గొని కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు.

# ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ స్కూల్..?

- సర్వే నంబర్ 23లో రేడియంట్ హైస్కూల్ నిర్మాణంపై అనేక అనుమానాలు
- రెవెన్యూ.. టౌన్‌ప్లానింగ్.. విద్యాశాఖ అధికారుల మౌనం ఎందుకు?






**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం వైఫల్యమా? లేక అధికారుల నిర్లక్ష్యానికి అక్రమ నిర్మాణాలు అద్దం పడుతున్నాయా? సూరారం శ్రీకృష్ణనగర్‌లోని సర్వే నంబర్ 23 ప్రభుత్వ భూమిలో రేడియంట్ హైస్కూల్ నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.ప్రభుత్వ భూమి అని రికార్డుల్లో ఉంటే అక్కడ ప్రైవేట్ విద్యాసంస్థ నిర్మాణానికి అనుమతి ఎలా లభించింది? భూమిపై యాజమాన్య హక్కు లేదా చట్టబద్ధమైన లీజ్ పత్రాలు లేకుండా పాఠశాల నిర్మాణానికి అనుమతులు ఎలా మంజూరయ్యాయి? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**నిర్మాణం కనిపించలేదా..?**
భవనం నిర్మాణం దశలవారీగా సాగుతున్నా కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు, గాజులరామారం సర్కిల్–57 టౌన్ ప్లానింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులు ఎందుకు స్పందించలేదన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.తెలంగాణలో భవన అనుమతుల ప్రక్రియలో భూమి, భవనానికి సంబంధించిన అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. నాన్–రెసిడెన్షియల్ నిర్మాణాలకు సంబంధించి TG-bPASS ద్వారా అనుమతుల ప్రక్రియ కొనసాగుతుంది.

**ప్రభుత్వ స్థలమైతే అనుమతి ఎవరిచ్చారు?**
సర్వే నంబర్ 23లోని స్థలం నిజంగా ప్రభుత్వ భూమి అయితే.. ప్రైవేట్ స్కూల్ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన అధికారి ఎవరు? ఏ పత్రాల ఆధారంగా అనుమతి ఇచ్చారు? భూమి యాజమాన్యాన్ని ఎవరు నిర్ధారించారు? భవన నిర్మాణానికి మంజూరైన ప్లాన్ ఏమిటి? ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఉందా? అన్న ప్రశ్నలకు సంబంధిత శాఖలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.అదేవిధంగా పాఠశాల గుర్తింపు కోసం భూమి యాజమాన్యం లేదా చట్టబద్ధమైన లీజ్ ఆధారాలు అవసరమని విద్యాశాఖ నిబంధనలు పేర్కొంటున్నాయి.

**ముడుపుల ఆరోపణలపై విచారణ ఎప్పుడు?**
స్థానికంగా అనుమతులు, నిర్మాణాల విషయంలో ముడుపుల వ్యవహారం నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, వాటిపై ఆధారాలు బయటకు రావాల్సి ఉంది. అయితే ఈ ఆరోపణలు నిజమా? కాదా? అన్నది తేల్చాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే.ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు కళ్ల ముందే నిర్మాణాలు జరుగుతున్నా స్పందించకపోతే.. ప్రజలు అనుమానాలు వ్యక్తం చేయడం సహజమే.

**కలెక్టర్ స్థాయి విచారణకు డిమాండ్.**
సర్వే నంబర్ 23 భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, భూమి వర్గీకరణ, యాజమాన్య హక్కులు, పాఠశాలకు సంబంధించిన గుర్తింపు, భవన అనుమతులు, నిర్మాణ ప్లాన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమి అని నిర్ధారణ అయితే అనుమతులు ఎలా వచ్చాయి? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదు? బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయా? అన్నదే ఇప్పుడు ప్రజల ప్రశ్న.ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు మౌనంగా ఉంటే.. ఆ మౌనం వెనుక కారణమేంటో ఉన్నతాధికారులు తేల్చాల్సిన సమయం ఆసన్నమైంది.

# శుభకార్యాల్లో డబ్బుల కోసం ఇబ్బందులు పెడితే కేసులు

**జగద్గిరిగుట్ట పోలీసుల హెచ్చరిక**





**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ వర్గానికి చెందిన పెద్దలు, నాయకులను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేకంగా సూచనలు చేశారు. గృహప్రవేశాలు, ఇతర శుభకార్యాల సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేయడం, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడటం చేయరాదని స్పష్టం చేశారు.
ప్రజలకు అసౌకర్యం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు. పోలీసుల సూచనలను ఉల్లంఘించి తిరిగి ఇలాంటి ఘటనలకు పాల్పడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని జగద్గిరిగుట్ట ఎస్‌హెచ్‌ఓ స్పష్టం చేశారు.
ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా వ్యవహరించాలని ట్రాన్స్‌జెండర్ వర్గం నాయకులకు పోలీసులు సూచించారు.

# రెండు రోజుల్లో ఐదు కేసులు ఛేదించిన జగద్గిరిగుట్ట పోలీసులు

- నిందితుల అరెస్ట్.. రూ.9 లక్షల నగదు, 3.5 తులాల బంగారం, రూ.10 లక్షల విలువైన బ్యాటరీలు రికవరీ



**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన జగద్గిరిగుట్ట పోలీసులు కేవలం రెండు రోజుల్లో ఐదు కేసులను ఛేదించారు. వివిధ కేసుల్లో నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు మోసానికి గురైన నగదు, బంగారం, చోరీకి గురైన విలువైన వస్తువులను రికవరీ చేశారు.

మోసం, ఐటీ యాక్ట్‌కు సంబంధించిన కేసులో మార్కాపురం ప్రాంతానికి చెందిన కామినెడ్డి శివమోహన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు 12 ఏళ్ల పాటు ఎస్‌ఎస్‌బీలో కానిస్టేబుల్‌గా పనిచేసిన నిందితుడు అనుచిత ప్రవర్తన, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు కారణంగా సర్వీసు నుంచి తొలగించబడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడిన అనంతరం పలువురితో పరిచయాలు పెంచుకుని, వారి నమ్మకాన్ని సంపాదించి డబ్బులు తీసుకుని మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుత కేసులో బాధితురాలిని వివిధ కారణాలతో నమ్మించి సుమారు రూ.9 లక్షల నగదు తీసుకోవడంతో పాటు 3.5 తులాల బంగారాన్ని కూడా తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. బంగారాన్ని కంభంలోని కెనరా బ్యాంకులో తాకట్టు పెట్టినట్లు గుర్తించారు.నిందితుడిపై గతంలోనూ మార్కాపురం, గిద్దలూరు ప్రాంతాల్లో ఇలాంటి మోసం కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

జగద్గిరిగుట్ట పరిధిలోని అస్బెస్టాస్ కాలనీలో గత 15 రోజులుగా రాత్రి వేళల్లో జరుగుతున్న వరుస ఇళ్ల దొంగతనాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గరికపాటి వెంకటేష్‌ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు.నిందితుడు మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఒక ఇంట్లో మొబైల్ ఫోన్, మరో ఇంట్లో వెండి వస్తువులు, ఇంకో ఇంట్లో 3 గ్రాముల బంగారం, రూ.60 వేల నగదు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి మొబైల్ ఫోన్, 3 గ్రాముల బంగారాన్ని రికవరీ చేశారు.

జగద్గిరిగుట్ట పరిధిలోని ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌లో నాలుగు బ్యాటరీలు చోరీకి గురైన కేసులో తోట గురువప్పను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆగస్టు 15న బ్యాటరీలను చోరీ చేసిన నిందితుడు వాటిని స్క్రాప్ షాపులో విక్రయించి వచ్చిన డబ్బుతో గిద్దలూరుకు వెళ్లినట్లు దర్యాప్తులో గుర్తించారు.ఒక్కో బ్యాటరీ విలువ సుమారు రూ.2.50 లక్షలు కాగా, నాలుగు బ్యాటరీల విలువ సుమారు రూ.10 లక్షలు. ప్రత్యేక బృందం గిద్దలూరుకు వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన నాలుగు బ్యాటరీలను రికవరీ చేసింది. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

నేరాల నియంత్రణ, కేసుల త్వరితగతిన ఛేదనలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ జగద్గిరిగుట్ట పోలీసులు సమన్వయంతో దర్యాప్తు చేపట్టారు. కేవలం రెండు రోజుల్లో ఐదు కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు విలువైన సొత్తును రికవరీ చేశారు.కుత్బుల్లాపూర్ డీసీపీ కోటి రెడ్డి ఆదేశాల మేరకు, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాలగంగి రెడ్డి ఆధ్వర్యంలో కేసులను ఛేదించారు. ఇన్‌స్పెక్టర్ సురేష్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర రెడ్డి, ఏఎస్సై రామ్ కుమార్, పీసీలు నరేష్ గౌడ్, రమేష్, డబ్ల్యూపీసీ సుమ కేసుల ఛేదనలో విశేష కృషి చేశారు. వారి పనితీరును ఉన్నతాధికారులు అభినందించి రివార్డుతో సత్కరించారు.

# TG QUESTకు రూ.10 లక్షల విలువైన డ్రోన్ విరాళం





**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాల నియంత్రణ, ముందస్తు పోలీసింగ్‌ను బలోపేతం చేసేందుకు చేపట్టిన TG QUEST కార్యక్రమానికి మద్దతుగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌కు అధునాతన DJI Matricవ 4ట డ్రోన్ అందింది.టెక్నాలజీపై ఆసక్తి కలిగిన శ్రీ హర్ష రూ.10 లక్షల విలువైన డ్రోన్‌ను పోలీస్ కమిషనర్ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్‌కు సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో అందజేశారు.ఈ డ్రోన్ ద్వారా వైమానిక నిఘా, జనసమూహాల పర్యవేక్షణ, గాలింపు--రక్షణ చర్యలు, ఘటనల అంచనా వంటి కార్యకలాపాలను పోలీసుల పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. GIS, క్రైమ్ డేటా, CCTV, Dial 112, AI, అనలిటిక్స్ వంటి సాంకేతిక వ్యవస్థలను TG QUESTతో అనుసంధానించి నేరాలను ముందస్తుగా అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నారు.సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌కు విలువైన సహకారం అందించిన శ్రీ హర్షను కమిషనర్ బి. సుమతి అభినందించారు.

# పోలీసు అధికారుల సంఘం నూతన కార్యవర్గానికి డీజీపీ శుభాకాంక్షలు

**- నల్ల శంకర్‌రెడ్డి ప్యానెల్‌కు ఘన విజయం**



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ పోలీసు అధికారుల సంఘం--హైదరాబాద్ సిటీ యూనిట్ 2026 ఎన్నికల్లో నల్ల శంకర్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి ఆధ్వర్యంలో డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు అధికారులు, వారి కుటుంబాల సంక్షేమానికి సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సంఘ సభ్యుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా నల్ల శంకర్‌రెడ్డి, కార్యదర్శిగా పి. రాఘవేందర్, ఉపాధ్యక్షులుగా కాంప శ్రీశైలం, వై. అశోక్, సి. నవీన్ (పీసీ), సంయుక్త కార్యదర్శిగా ఎన్. అశోక్ (ఇన్‌స్పెక్టర్) ఎన్నికయ్యారు.నిర్వహణ కార్యదర్శులుగా బి. శ్రీనివాస్ (ఎస్ఐ), పి. వినీత్, ఎం. రాజేంద్ర కుమార్ (హెచ్‌సీ), ఏ. శేషికాంత్ (పీసీ), కోశాధికారిగా మామిడి కేశవ్, కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా ఏ. అలెక్స్ తదితరులు ఉన్నారు.నూతన కార్యవర్గం పోలీసు అధికారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయించింది.

మంగళవారం, సెప్టెంబర్ 08, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు





**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లోని ఓ సెలూన్ ప్రారంభోత్సవానికి వెళ్లి యజమానిని డబ్బులు డిమాండ్ చేసి బెదిరించిన ఘటనపై ఇద్దరు ట్రాన్స్‌జెండర్లపై జీడిమెట్ల పోలీసులు ఎక్స్‌టార్షన్ కేసు నమోదు చేశారు. డబ్బులు ఇవ్వకపోతే తమ వర్గీయులను తీసుకొచ్చి న్యూసెన్స్ చేస్తామని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ట్రాన్స్‌జెండర్ వర్గీయులతో సమావేశం నిర్వహించి కౌన్సెలింగ్ ఇచ్చారు. షాపుల ప్రారంభోత్సవాలు, గృహప్రవేశాలు, వేడుకలు, పండుగలు తదితర కార్యక్రమాల్లో డబ్బులు డిమాండ్ చేయడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ కె. రవికుమార్ స్పష్టం చేశారు.

# ఏటూరునాగారంలో రోడ్డెక్కిన విద్యార్థులు

- ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థులకు నరకయాతన
- మంత్రి సీతక్కకు విద్యార్థుల సమస్యలు కనిపించడం లేదా?
- బడే నాగజ్యోతి













**ఏటూరునాగారం ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. కంటతడి పెట్టుకుంటూ తమ సమస్యలను వెల్లడించిన విద్యార్థులు హాస్టల్‌లో కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో తాగునీటి సదుపాయం సరిగా లేదని విద్యార్థులు వాపోయారు. బాత్రూంలు అధ్వానంగా ఉండి వినియోగానికి అనుకూలంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ సమస్యలను ప్రశ్నిస్తే వార్డెన్ దూషిస్తూ, కొడుతున్నారని విద్యార్థులు ఆరోపించారు. విద్యార్థుల కష్టాలను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ, విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకుంటూ రోడ్డెక్కే పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. "మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకునే మంత్రి సీతక్కకు గిరిజన బాలికల హాస్టల్‌లో విద్యార్థులు పడుతున్న కష్టాలు కనిపించడం లేదా?" అని బడే నాగజ్యోతి ప్రశ్నించారు. విద్యార్థులకు కనీసం తాగునీరు, పరిశుభ్రమైన బాత్రూంలు, సురక్షితమైన వసతి కల్పించలేని మంత్రి సీతక్క ఏం సాధించిందని నిలదీశారు. విద్యార్థులు తమ సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేక, చివరకు రోడ్డెక్కి కన్నీళ్లు పెట్టుకోవాల్సి రావడం మంత్రి నియోజకవర్గం లో ఇలాంటి సంఘటనలు జరగడం నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శించారు. గిరిజన మహిళా మంత్రి అయినా ఉండి ఈ నియోజకవర్గ ప్రజల ఓట్ల తో గెలిచి మంత్రివై ఉండి ఈ నియోజకవర్గంలో గిరిజన సంక్షేమ హాస్టల్లో ఇలాంటి పరిస్థితి ఉండడం నీకు సిగ్గుచేటు ఇప్పటికైనా మంత్రి సీతక్క కళ్ళు తెరిచి గిరిజన హాస్టల్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం విద్యార్థులను కొట్టడం, దూషించడం వంటి ఆరోపణలు నిజమైతే బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు భద్రత, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. మంత్రి సీతక్క ఇప్పటికైనా రాజకీయ ప్రచారాలు పక్కనపెట్టి, ఏటూరునాగారం గిరిజన బాలికల హాస్టల్‌కు వచ్చి విద్యార్థుల కష్టాలను స్వయంగా తెలుసుకోవాలని బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. "విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే మంత్రి సీతక్క మౌనంగా ఉండటం సిగ్గుచేటు. వారి సమస్యలు పరిష్కరించే వరకు బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడుతుంది" అని బడే నాగజ్యోతి స్పష్టం చేశారు.

# తెలంగాణలో రాక్షస పాలన కొనసాగుతుంది

- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్ సరైంది కాదు
- మహిళ ఎమ్మెల్యేల పట్ల పోలీసుల వైఖరి సిగ్గుచేటు
- బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహారావు
- ములుగు జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో











**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలనను కొనసాగిస్తుందని బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సోమవారం ఉదయం అసెంబ్లీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటని అన్నారు. ఈ మేరకు వారు తమ పార్టీ నాయకులతో కలిసి ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ..మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించి వారిని ఇబ్బందుల గురిచేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో పోలీసులు కీలుబొమ్మలుగా మారారని అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, అప్పుడు ప్రభుత్వం యొక్క పనితీరు కళ్ళకు కట్టొచ్చినట్టు మరోసారి కనబడుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలియజేసే అక్కులు సైతం కాంగ్రెస్ ప్రభు త్వం కాలరాస్తుందని ఆయన మండిపడ్డారు. ధర్నా రాస్తారోక మూలంగా జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన చేరుకొని నిరసనకారులు ఆందోళన విరమించేలా చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాని కొమ్ము రమేష్ రెడ్డి, పోరిక గోవింద్ నాయక్, బైకాని సునీత ఓదెలు (కౌన్సిలర్), సాగర్, కొగిల లక్ష్మి, మల్క రమేష్ , ఆకుతోట చంద్రమౌళి,గౌనెల భవాని, గడ్డం భాస్కర్, జి. రఘు, డి. శ్రీనివాస్, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, చెన్నా విజయ్, లింగాల రమణారెడ్డి,భూక్యా మురళి, కె. మహేందర్, భూక్యా తిరుపతమ్మ, ఏనగందుల వెంకటేష్, కొల్లా వెంకన్న, వలి బాబా, రాజు, అవుండ్ల కుమార్, బొంగు సారంగపాణి, కొగిల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో భారీ డీజేలకు నో







**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 7 (పీపుల్స్ న్యూస్ )**
గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపుల నేపథ్యంలో డీజే నిర్వాహకులకు అత్తాపూర్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో డీజే సౌండ్ సిస్టమ్ యజమానులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను వివరించారు. నిబంధనల ప్రకారం ప్రార్థనా ప్రదేశాలు, ఊరేగింపుల్లో రెండు సాధారణ సౌండ్ బాక్సులను మాత్రమే పరిమిత శబ్ద తీవ్రతతో వినియోగించేందుకు అనుమతి ఉందని తెలిపారు. భారీ డీజేలు, సౌండ్ వాల్స్‌కు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి శబ్ద కాలుష్యానికి పాల్పడితే డీజే యజమానులు, ఉత్సవ నిర్వాహకులపై కఠిన కేసులు నమోదు చేయడంతో పాటు సౌండ్ పరికరాలను స్వాధీనం చేసుకుంటామని అత్తాపూర్ పోలీసులు హెచ్చరించారు. శాంతియుతంగా, నిబంధనలకు లోబడి ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com